Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 298 విశాఖపట్నం, 15 సెప్టెంబరు 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి : మోదీ



జమ్మూ/శ్రీనగర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ శనివారం జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. ఆ తరహా పార్టీలు ఈ ప్రాంతంలో అభివృద్ధిని దెబ్బతీశాయని విమర్శించారు. అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆరోజులు ముగిశాయని చెప్పారు. అలాగే భాజపా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

"ఈ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన జమ్మూకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పరివారవాదులు వంచన చేయడం ప్రారంభించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి.

2000 సంవత్సరం నుంచి ఇక్కడ పంచాయతీ ఎన్నికలు జరగలేదన్న సంగతి మీకు తెలిసిందే. కొత్త నేతలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే కొత్తనాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. ఈ ప్రాంతంలో అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని మీకు తెలుసు. లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఆ రోజులు ముగిశాయి" అని మోదీ మాట్లాడారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వెల్లడించారు. పలు హామీలను ప్రకటించారు.

ఇదిలా ఉంటే.. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్‌లో మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో.. వరుసగా ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. కిష్త్వాడ్, ఉధంపుర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఈ ప్రాంతాల్లో వరుసగా రెండోరోజు గాలింపుచర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం కానివ్వం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఇప్పటికే తమ నిబద్ధత నిరూపించుకున్నామని, జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధి ఏంటని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నిలదీశారు. అధికారంలో ఉండగా వైసీపీ వైఫల్యం కారణంగానే ప్రైవేటీకరణ ప్రతిపాదన ముందుకు వెళ్లిందని తెలిపారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం కానివ్వమని స్పష్టం చేశారు. సింహాచలంలో, సిరిపురం వి.ఎం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్స్ ఎరీనా వద్ద తనను కలిసిన మీడియాతో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉండగా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినప్పుడు అధికారంలో ఉన్న విజయ సాయిరెడ్డి గానీ వైసీపీ ఎంపీలు గానీ ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆమరణ దీక్ష చేశారని, అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గర్భాం మాంగనీస్ గనుల లీజును పొడిగించారని చెప్పారు. సాక్షాత్తు స్టీల్ మంత్రి కుమారస్వామి విశాఖ వచ్చి మరీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉండబోదని చేసిన విస్పష్ట ప్రకటన కూటమి విజయమని తెలిపారు. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు చేసిన ప్రైవేటీకరణ ప్రతిపాదన చంద్రబాబు చొరవ కారణంగా ఆగిపోయిందని గుర్తు చేశారు. తెలుగు

(మిగతా 2లో)

## సానుకూల దృక్పథంతో పనిచేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు సానుకూల దృక్పథం, ఆలోచనలతో పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు అన్నారు. శనివారం ఇంజనీర్స్ డే మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలలో భాగంగా వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సును ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులు తమ సమయాన్ని జ్ఞానాన్ని పొందడానికి వెచ్చించాలని, పూర్తి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లలో ఏయూ మెరుగైన స్థానం సాధించిందని, రానున్న కాలంలో దేశంలోని అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూను తీర్చిదిద్దడం లక్ష్యంగా సమిష్టిగా పనిచేస్తామన్నారు.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ నేవల్ ప్రాజెక్ట్స్(విశాఖ) చీఫ్ ఇంజనీర్ బ్రిగేడియర్ సురేష్ రామనాథన్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ సవాళ్లను విసిరే రంగంగా ఇది నిలుస్తుందన్నారు. కాలుష్య నియంత్రణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, నూతన మెటీరియల్స్‌పై దృష్టిసారించాలని యువతకు సూచించారు. సిక్కిం, కాశ్మీర్ వంటి ప్రాంతాలలో

(మిగతా 2లో)

## భవిష్యత్‌లో వరద ప్రవాహానికి అడ్డులేకుండా కల్వర్టులు నిర్మిస్తాం : మంత్రి నారాయణ



విజయవాడ : నగరంలో వరద నీరు దాదాపు తగ్గిపోయిందని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. రేపటికల్లా మొత్తం 32 వార్డులు సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. వరద నీటితో ఇళ్లలో చాలా బురద పేరుకుపోయిందని, అన్ని వీధుల్లో ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేసి క్లీనింగ్ చేయిస్తున్నామన్నారు. విజయవాడ నగరంలోని కండ్రిక, బోస్ నగర్, జర్నలిస్టు కాలనీల్లో నారాయణ పర్యటించారు. వరద నీరు ఉన్న ప్రాంతాలతోపాటు శానిటేషన్ జరుగుతున్న చిన్న చిన్న రోడ్లపై ఆయనే స్వయంగా బైక్ నడుపుకొంటూ వెళ్లారు. వరద నీరు ఉన్న ప్రాంతాల్లో వందలాది మంది పారిశుద్ధ్య కార్మికులతో క్లీనింగ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. జర్నలిస్టు కాలనీలో వరద నీటిని భారీ మోటార్లతో బయటికి పంపింగ్ చేస్తున్న పనులను పరిశీలించారు.

వరద నీరు ఉన్న ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ కొన్నిచోట్ల జరగలేదని బాధితులు చెబుతున్నారన్న మంత్రి... అలాంటి చోట్ల మరోసారి చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. వరద నీరు బయటకి వెళ్లేందుకు నున్న రోడ్డు, బైపాస్ రోడ్డు, 100 అడుగుల రోడ్లలో చాలా చోట్ల గండ్లు కొట్టామన్నారు. గండ్లు కొట్టిన చోట తాత్కాలికంగా పైప్ లైన్లు వేయాలని అధికారులకు సూచించామన్నారు. భవిష్యత్తులో రోడ్లపై నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కల్వర్టులు నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

## సత్వర న్యాయాన్ని అందించడమే లోక్ అదాలత్ ధ్యేయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లోక్ అదాలత్ ధ్యేయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ పేర్కొన్నారు. ప్రజలు, కేసులతో సంబంధం ఉన్న కక్షిదారులు, వివిధ శాఖలు తమ కేసులను పరిష్కరించుకునేందుకు ఇదొక మంచి వేదిక అని, ఇలాంటి వేదికలను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాసదన్ వద్ద శనివారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు.

దేశ, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని న్యాయస్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించబడతాయని ఆయన వివరించారు. కావున కక్షిదారులు పెద్ద ఎత్తున కేసులను రాజీచేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

తొలుత రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మరియు రాష్ట్ర హైకోర్ట్ న్యాయమూర్తి అమరావతి నుంచి ప్రారంభించిన డిజిటల్ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి.శేషమ్మ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, కమర్షియల్ కోర్టు జడ్జ్ కేశవ చార్యులు, మహిళా కోర్టు జడ్జ్ బి.శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జ్

(మిగతా 2లో)

PM Surya Ghar Mufti bijali yojana with MSL SOLAR



MSL SOLAR
For Grid connected rooftop solar with MNRE specified modules, Inverter, Hot Dip galvanized structure, installation will be done by skilled technicians.
Subsidy upto
Rs/- 78,000/-
Directly to customer account.
msl
Call 9347052341 or WhatsApp



(మొదటి పేజీ తరువాయిలు)

## స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం కానివ్వం

ప్రజలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ఒక పరిశ్రమ కాదని, సెంటిమెంట్ అని పేర్కొన్నారు. అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ కోసం పార్లమెంటులో ప్రశ్నించని, ఎలాంటి త్యాగాలు చేయని వైసీపీ ఎంపీలకు ఆ పరిశ్రమ పేరెత్తే అర్హత లేదన్నారు. ఇలాగే ప్రభుత్వ రంగంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తామని ప్రతిపాదిస్తే ఆ రాష్ట్ర సీఎం ఏ ప్రైవేటు సంస్థ వస్తుందో చూస్తానని హెచ్చరిక చేయడంతో అప్పట్లో కేంద్రం దిగి వచ్చిందని, కార్మికుల్లో ఆశలు రేకెత్తించే ఒక్క ప్రకటన కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేదని ధ్వజమెత్తారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డికి అలవాటని విమర్శించారు. ప్లాంట్ లో జరుగుతున్న పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతామని, ప్రధానికి నివేదిస్తామని వివరించారు.

## సానుకూల దృక్పథంతో పనిచేయండి

గతంలో చేసిన పలు నిర్మాణాలు, ప్రస్తుతం చోటుచేసుకుంటున్న మార్పులు తెలియజేశారు. నేల స్వభావం నుంచి పర్యావరణ మార్పుల వరకు ప్రతీ అంశంపై ఎంతో శ్రద్ధ వహించాలన్నారు. జిఐఎస్, రిమోట్ సెన్సింగ్ రంగాలలో నిష్ణాతులుగా మారాలని సూచించారు. రానున్న కాలంలో ఇవి ఎంతో కీలకంగా నిలుస్తాయన్నారు. సమిష్టిగా పనిచేయడం,జ్ఞానాన్ని పంచుకోవడం ఎంతో అవసరమన్నారు.

విభాగాధిపతి ఆచార్య కె.రాంబాబు మాట్లాడుతూ ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం బోధన, పరిశోధన, కన్సల్టెన్సీ రంగాలలో ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిందన్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఆరు ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఐ.శివ పార్వతి, స్టూడెంట్ కన్వీనర్ దినేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బిఐఎస్ విజయవాడ డిప్యూటి డైరెక్టర్ డి.అఖిల్ ప్రత్యేక ప్రసంగం అందించారు. అనంతరం విద్యతో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలు ప్రధానం చేశారు. విభాగ ఆచార్యులు కె.శ్రీనివాస రావు,సి.ఎస్.వి సత్యనారాయణ రెడ్డి, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు సంచికను వీసీ ఆవిష్కరించారు.

## సత్వర న్యాయాన్ని అందించడమే లోక్ అదాలత్ ధ్యేయం

పి.శ్రీసత్యదేవి, ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.డి.వి.ఎన్. సింధూర, ఫోర్త్ అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కె.వాసుదేవ రావు, చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం.ప్రదీప్ కుమార్, సెకండ్ అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎస్.వరలక్ష్మీ, థర్డ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి.కార్తిక్, ఫిఫ్త్ అడిషనల్ సివిల్ జడ్జ్ జి. సింధూ, సిక్స్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫర్ రైల్వేస్ అనురాగ్ కొమ్మూది,థర్డ్ స్పెషల్ మేజిస్ట్రేట్ వై.గణపతి, ఇతర న్యాయమూర్తులు తదితరులు బెంచ్ లను నిర్వహించి, వివిధ కేసులను పరిష్కరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, పోలీస్,బిఎస్ఎన్ఎల్, ఇన్సూరెన్స్,బ్యాంకు అధికారులు,న్యాయవాదులు కక్షిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.

## ఐఐఎఫ్ఏ ఉత్సవం-2024 కార్యక్రమానికి హాజరుకానున్న రామ్ చరణ్



దక్షిణాది సినీ అవార్డుల పండుగ ఐఐఎఫ్ఏ ఉత్సవం-2024 కార్యక్రమానికి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హాజరు కానున్నారు. అబుదాబిలోని యాస్ ఐలాండ్ లో సెప్టెంబరు 27న ఐఐఎఫ్ఏ (ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్) వేడుక జరగనుంది. ఇక్కడి ఎతిహాద్ ఎరీనా వేదికగా జరిగే ఈ అవార్డుల ఉత్సవంలో రామ్ చరణ్ సందడి చేయనున్నారు. ఈ మేరకు ఐఐఎఫ్ఏ నిర్వాహకులు ఓ ప్రకటనలో వెల్లడించారు.

కాగా, రామ్ చరణ్ ప్రస్తుతం శంకర్ డైరెక్షన్ లో గేమ్ చేంజర్ చిత్రంలో నటిస్తున్నారు. ఈ పాన్ ఇండియా మూవీ డిసెంబరులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ స్పోర్ట్స్ ఓరియెంటెడ్ చిత్రంలో నటించనున్నారు.

## భారీగా పెరిగిన బంగారం ధరలు



గత కొన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న బంగారం ధరలకు మళ్లీ రెక్క లొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ తోపాటు దేశీయంగానూ కొనుగోళ్లు పెరగడంతో పుత్తడి ధరలు రెండు నెలల గరిష్ఠాన్ని తాకాయి. నిన్న ఒక్క రోజే పది గ్రాముల బంగారం ధరపై రూ. 1,200 పెరిగి రూ. 75,550కి చేరింది. అంతకుముందు ఈ ధర రూ. 74,350గా ఉంది. ఇక, హైదరాబాద్‌లో 99.9 స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,300 పెరిగి రూ. 74,450కి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధరపై రూ. 1200 పెరిగి రూ. 68,250కి చేరింది.

గత నాలుగు రోజులుగా పెరుగుతూ వస్తున్న వెండి ధరలు నిన్న మరోమారు పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పెరగడంతో నిన్న కిలో వెండిపై రూ. 2 వేలు పెరిగి రూ. 89 వేలకు చేరింది. గత నాలుగు రోజుల్లో కిలో వెండిపై ఏకంగా రూ. 5,200 పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో ఈ ధర రూ. 95 వేలుగా నమోదైంది.

# మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ జిల్లా చైర్మన్ గా అప్పలరాజు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ సమీపంలో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న మోడీ ఆఫీసులో శనివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశాన్ని నిర్వహించడం జరిగినది,ఈ సంస్థ ప్రతినిధి అయినటువంటి కొణతాల అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా , రాష్ట్ర డెవలప్మెంట్ కన్వీనర్,ఉమ్మడి విశాఖ జిల్లా ఇంచార్జ్ , . కోడూరు రాధా పుష్పవతి , రాష్ట్ర డెవలప్మెంట్ కన్వీనర్ (వెస్ట్ గోదావరి),.బొలుసు సత్య నారాయణ , గాజువాక సంస్థ చైర్మన్,. డి కృష్ణంరాజు , విశాఖ జిల్లా అభివృద్ధి కమిటీ కన్వీనర్,. పెద్దిరెడ్డి ప్రసాద్, పాయకరావుపేట యూనిట్ చైర్మన్ బాలేపల్లి చిన్న బాబు , ఉక్కు నగర అధ్యక్షులు, పడగల శ్రీనివాసరావు , ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో కోడూరు రాధా పుష్పవతి మాట్లాడుతూ ఎస్. రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించబడిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది సభ్యులతో, ఇప్పటివరకు రాష్ట్రంలో 121 యూనిట్లు నెలకొల్పడం జరిగినదని,.పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, .పేదలకు వైద్య పరీక్షలు,. పిల్లల చదువులకు సహకారం,5. శాంతి ర్యాలీలు,.చైతన్య కార్యక్రమాలు,. ఆత్మీయుల కలయికలు. ముఖ్యంగా . ఉచిత బాడీ ఫ్రీజర్లు,. పార్థిక దేహానికి ఉచిత శాంతి రథం, అంశాలతో ఈ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థని ప్రారంభించడం జరిగిందని ఆమె తెలియజేశారు. కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ యొక్క సంస్థకు అనకాపల్లి జిల్లా నుంచి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కొణతాల అప్పలరాజు ని జిల్లా చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది, పెద్దిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ కొణతాల అప్పలరాజు గారిపై ప్రగాఢ విశ్వాసం ఉందని, సంస్థ అభివృద్ధికి కృషి చేస్తారని అప్పలరాజు ద్వారా సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, తన వంతు సహాయంగా 20 వేల రూపాయలు కొణతాల అప్పలరాజు గారికి అందించడం జరిగినది,ఈ యొక్క కార్యక్రమానికి అనకాపల్లి మాజీ రిటైర్డ్ ఎస్సై, . గోపాల్ రావు రిటైర్డ్ బ్యాంకు మేనేజర్, రాఘవ్ గారు, స్టీల్ ప్లాంట్ రిటైర్డ్ సీనియర్ మేనేజర్, . డి.శివరాం తో పాటు బొడ్డేడ నాగేశ్వరావు, కట్టా సాయి, బొట్టా సంతోష్ యాదవ్ , బుద్ధ చంద్ర , జగదీష్ , పల్ల బాబూజీ , కాండ్రేగుల అరుణ, సంఘ సేవకుడు జే.తరుణ్ , డి.జగదీష్ ,బొడ్డేడ భాస్కర్ రావు సంస్థ సభ్యులుగా సభ్యత్వాలు తీసుకోవడం జరిగినది.

# ఘనంగా బాబు జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు) జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక సోదర సంక్షేమ సేవా సమితి, శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయ కమిటీ బాబు పుట్టినరోజు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాయి. సోదర సంక్షేమ సేవా సంస్థ వ్యవస్థాపకులు కొణతాల పూర్ణచంద్రరావు మాట్లాడుతూ బాబు తమ సంస్థ గౌరవ సభ్యులుగా ఉన్నారని అనాధాశ్రమ పిల్లలకు చేయూతనివ్వడమే కాకుండా దేవాలయాల అభివృద్ధికి తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఇటీవల నాగేంద్ర స్వామి ఆలయం వద్ద మాధవసేవే మానవ సేవ అని నమ్మి తమ మిత్రులతో నారాయణ సేవ కార్యక్రమాలను ప్రారంభించారని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు కోరారు. కార్యక్రమంలో సోదర సంక్షేమ సేవా సంస్థ ప్రతినిధులు పీ.వి. జగన్మోహన్ రావు, పైసా మాస్టారు, ఆడారి త్రినాధ రావు, సోదర సంక్షేమ సేవా సంస్థ సభ్యులు, దిబ్బ వీధి శ్రీ నాగేంద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డేడ రోషన్ కుమార్, ఆలయ సలహాదారులు ఎల్లపు సత్యనారాయణ ఎల్లపు గోవిందా కొణతాల రాంబాబు మాస్టారు, సభ్యులు మద్దాల క్రాంతి కుమార్, శ్రీ సీతారామ దేవస్థానం కమిటీ సభ్యులు మద్దాల జగది, కొణతాల జయబాబు, పీలా రమణారావు శిలపర శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చైనాతో సరిహద్దు వివాదాలపై విదేశాంగ మంత్రి జైశంకర్



చైనాతో సరిహద్దు వివాదంపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక ప్రకటన చేశారు. చైనాతో 75 శాతం సమస్యలను పరిష్కరించుకున్నామని ఆయన చెప్పారు. జైశంకర్ ఈ ప్రకటన చేసిన మరుసటి రోజే చైనా విదేశాంగ శాఖ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. తూర్పు లడఖ్‌లోని గాల్వాన్‌తో సహా నాలుగు ప్రాంతాల నుంచి తమ సైన్యాన్ని తొలగించినట్లు చైనా తెలిపింది. ప్రస్తుతం సరిహద్దులో పరిస్థితి నిలకడగా ఉంది. ఫలితంగా చైనాతో భారత్ ద్వైపాక్షిక సబంధాలను మెరుగుపరచుకోడానికి అడుగులు పడుతున్నాయి.

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో కలిశారు. ఈ సమావేశంలో తూర్పు లడఖ్‌లో సరిహద్దు వివాదంపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా, పరస్పర అవగాహన, విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచే వాతావరణాన్ని సృష్టించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ క్రమంలో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఇరువురు నేతలు అంగీకరించారు.

అదే సమయంలో, ఈ అంశంపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్‌ను అడిగినప్పుడు, తూర్పు లడఖ్‌లో సరిహద్దు వివాదం కారణంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో నెలకొన్న ప్రతిష్టంభన గురించి ప్రశ్నించగా.. నాలుగు ప్రాంతాల నుంచి ఇరు సైన్యాలు వెనక్కి వెళ్లాయని, సరిహద్దులో పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. చైనా-భారత్ సరిహద్దులోని పశ్చిమ సెక్టార్‌లో గాల్వాన్ లోయతో పాటు నాలుగు పాయింట్ల నుండి ఇరు దేశాల సైన్యాలు వెనక్కి తగ్గాయని చైనా ప్రతినిధి తెలిపారు. చైనా-భారత్ సరిహద్దులో పరిస్థితి స్థిరంగా, నియంత్రణలో ఉందన్నారు. నిజానికి, జెనీవాలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇచ్చిన ప్రకటన తర్వాత మావో నుంచి ఈ ప్రకటన వచ్చింది.

**వివాదంపై జైశంకర్ ఏమన్నారు?**

చైనాతో 75 శాతం సమస్యలను పరిష్కరించుకున్నామని, అయితే సరిహద్దులో పెరుగుతున్న సైనికీకరణే పెద్ద సమస్య అని జైశంకర్ అన్నారు. ఇరువర్గాల మధ్య చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. గాల్వాన్ లోయలో జరిగిన హింసాకాండ రెండు దేశాల మధ్య సంబంధాలను బాగా ప్రభావితం చేసిందని సూత్రీకరించారు. సంబంధాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలో ఆలోచిస్తున్నామని చెప్పారు. బలగాల మోహరింపు అంశంపై పరిష్కారం ఉంటే, సంబంధాలను మెరుగుపరచుకోవడం గురించి మాట్లాడవచ్చని అన్నారు.

**మే 2020 నుండి ప్రతిష్టంభన**

తూర్పు లడఖ్‌లో సరిహద్దు వివాదంపై భారత్, చైనాల మధ్య మే 2020 నుంచి ప్రతిష్టంభన కొనసాగుతోంది. జూన్ 2020లో గాల్వాన్ లోయలో జరిగిన భీకర ఘర్షణ తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. నాలుగేళ్లు గడిచినా ఇంకా పరిష్కారం దొరకలేదు. ప్రతిష్టంభనను పరిష్కరించడానికి, ఇరుపక్షాల మధ్య ఇప్పటివరకు 21 పర్యాయాలు కోర్ కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి నెలకొనకపోతే చైనాతో సంబంధాలు మెరుగుపడే ప్రసక్తే లేదని భారత్ స్పష్టంగా చెబుతోంది. మొత్తంగా ఇరు పక్షాలు సరిహద్దుల్లోని అనేక వివాదాస్పద ప్రాంతాల నుంచి తమ దళాలను ఉపసంహరించుకున్నాయి. దీంతో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు తొలి అడుగు పడిందని విదేశాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఈనెల 16వ తేదీన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ లో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని తేదీ 16-9-2024న ప్రభుత్వ సెలవు రోజు దృష్ట్యా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న మిలాద్ అన్ నబీ ప్రభుత్వ సెలవు రోజు కారణంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" రద్దు చేయడం జరిగిందని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## పంచాంగం

ఆదివారం 15 -09-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
భాద్రపద మాసం

| | |
|---|---|
| తిథి | : బ. ద్వాదశి ప. 03.01 |
| నక్షత్రం | : శ్రవణం సా. 04.57 |
| వర్జ్యం | : రా. 08.46 ల 10.17 |

## నేడు ఇంజనీర్స్‌డే

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విశేష కృషికి సాక్షాలు



ఇండియన్ సివిల్ ఇంజనీర్, స్టేట్స్‌మన్. భారతదేశంలో.. భారతీయ ఇంజినీరింగ్ దిగ్గజం భారతరత్న సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్యకు నివాళిగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15వ తేదీని ఇంజనీర్స్ డేగా జరుపు కుంటారు. అతను సివిల్ ఇంజనీర్, రాజనీతిజ్ఞుడు, మైసూర్ 19వ దివాన్. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ,స్వాతంత్ర్యానికి ముందు భారతదేశ అభివృద్ధికి కేంద్రీకృత, శాస్త్రీయ ప్రణాళికల ఆలోచనకు మార్గదర్శకత్వం వహించినందుకు భారత ఆర్థిక ప్రణాళికా పితామహుడిగా గౌరవించబడ్డారు.

అతను బ్లాక్ సిస్టమ్‌ను కనిపెట్టినందుకుగాను ప్రసిద్ధి చెందారు. అంటే.. ఓవర్‌ఫ్లో పరిస్థితుల్లో మూసివేసే స్వయంచాలక తలుపులు. అతను మైసూర్‌లోని కృష్ణ రాజ సాగర డ్యామ్ నిర్మాణానికి బాధ్యత వహించిన చీఫ్ ఇంజనీర్ అలాగే హైదరాబాద్ నగరానికి వరద రక్షణ వ్యవస్థ చీఫ్ డిజైనర్. ప్రతి సంవత్సరం అతని పుట్టినరోజు భారతదేశం ఇంజనీర్స్ డేగా జరుపుకుంటుంది.

**విశ్వేశ్వరయ్య కృషికి గుర్తులు:**

కృష్ణ రాజ సాగర్ ఆనకట్ట, బృందావన్ గార్డెన్, భద్రావతి ఉక్కు కర్మాగారం,మైసూర్ బ్యాంక్, దక్కన్ ప్రాంతంలో నీటిపారుదల వ్యవస్థ, స్వయంచాలిత వరదనీటి గేట్లు (పూనా దగ్గర)

హైదరబాద్‌కు వరద నీటి రక్షణ వ్యవస్థ, విశాఖపట్టణం రేవులో భూకోతను నివారించడం

తిరుమల, తిరుపతి మధ్య రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక,ఆసియాలోనే మొదటి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్,మైసూర్ సబ్బుల ఫ్యాక్టరీ, శ్రీ జయాచామ రాజేంద్ర పాలిటెక్నిక్ కాలేజ్,బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, మైసూర్ చక్కెర మిల్లులు

**భారతరత్న పురస్కారం:**

ఈయన 19వ మైసూరు దివాన్‌గా ఏడు సంవత్సరాల పాటు పని చేశారు. 1927 నుండి 1955వ సంవత్సరం వరకు స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా సేవలందించారు. ఈయన ఇంజనీరింగ్ విభాగంలో చేసిన సేవలను గుర్తిస్తూ 1955 సంవత్సరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు భారతరత్న పురస్కారం లభించింది. కర్ణాటకలోని ముద్దనేహళ్లి అనే చిన్న గ్రామంలో సెప్టెంబర్ 15, 1861లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మించారు.

ఇంజనీరింగ్ రంగంలో ఆయన సేవలు అమోఘం. దీంతో పాటు విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన్ను "వి.ఎం సర్" అని కూడా పిలుస్తారు. వంద సంవత్సరాలు జీవించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1962 సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన తుది శ్వాస విడిచారు. మనిషి మేధస్సుకు శాస్త్రీయత తోడైతే మహాద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించిన మోక్షగుండం పుట్టినరోజును నేటి ఇంజనీర్లు ఘనంగా జరుపుకుంటారు.

## ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు అందజేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత 4 రోజులుగా ఆంధ్రా మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లో మహేష్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ ఘనంగా నిర్వహించారు. 29 వార్డ్ కు చెందిన 8 టీమ్ లు పాల్గొనగా , ఈరోజు ఫైనల్ మ్యాచ్ లో చీతాస్ టీమ్ విన్నర్ గా, అమరావతి వారియర్స్ టీమ్ రన్నర్ గా నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు బహుమతులు అందజేశారు . అనంతరం వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ క్రీడలు శరీర సౌష్టవం తో పాటు ఆరోగ్యంగా, మానసిక సంతృప్తి కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

విశాఖ సమాచారమ్

ఆదివారం 15-09-2024

## నిధి

లోక వ్యవహారంలో నిధి అంటే సంపద. నిజానికి ఎంత తీసినా తరగని ధనపు పాతర అని దాని అర్థం. బంగారం, వెండి లాంటి ? లోహాలు, వజ్రవైడూర్యాలు, మణి మాణిక్యాల్లాంటి విలువైన వస్తువులను ధనమంటారు. అవి తరగని నిధిలా ఉంటే జీవితం సుఖమయంగా సాగిపోతుందని, వాటికోసం సాధారణ వ్యక్తులు అహరహం శ్రమిస్తూంటారు. ఈ క్రమంలో కొందరు అధర్మ, అక్రమ మార్గాలను అవలంబిస్తారు. ఆ ప్రయత్నంలో జరిగే అరాచకాలను, నష్టాలనూ చూసిన జ్ఞానులు 'ఇలాంటి సంపదలు, వాటివల్ల కలిగే పాపాలు, నష్టాలూ వద్దు' అనుకొని వాటి జోలికే పోయేవారు కారు. వాటి నుంచి ఇతరులనూ తప్పించాలనే ప్రయత్నంలో- భగవంతుడి సన్నిధినే గొప్ప పెన్నిధిగా ఎంచి దాన్ని సంపాదించే ప్రయత్నం చేయమని తమ కీర్తనలు, తత్వాల్లో బోధించిన గొప్ప భక్తులు, కవులు, వాగ్గేయకారులూ ఎందరో ఉన్నారు.

భక్తాగ్రేసరుడైన వాగ్గేయకారుడు త్యాగయ్య ఉంఛ(బిక్షాటన) వృత్తిలోనే నిత్యం తనకు, తన శిష్యులకూ కావాల్సిన దినుసులను సంపాదించుకునేవారట. ఆయన గొప్పతనం తెలిసిన ఎంతోమంది మహారాజులు తమ ఆస్థానాలకు ఆహ్వానించి సన్మానించాలని ఉవ్విళ్లూరేవారట. వారిలో తంజావూరును ఏలిన రెండో శరభోజి మహారాజు అమూల్య వస్త్రాభరణాలను ఆయనకు కానుకగా పంపి తన కొలువుకు రమ్మని ప్రార్థించాడట. కానీ త్యాగరాజు 'నిధి చాల సుఖమా? రాముని సన్నిధి చాల సుఖమా? నిజముగా దెల్పుమనసా...' అని తనను తాను ప్రశ్నించుకున్నట్టు జన బాహుళ్యానికి ప్రశ్నను సంధించాడు.

తనపై కీర్తనలు రాయమని అడిగిన నరసింహరాయుడికి 'మురహరు పదముల మొక్కిన శిరము పరుల వందనకు పరగదు శిరము' అని బదులిచ్చి, అతడి కోర్కెను నిరాకరించాడు అన్నమయ్య. అంటే ఆ శ్రీనివాసుడి సన్నిధే పెద్ద నిధి' అని, అదే కోరుకోదగిందని ఆయన నమ్మినట్టు రూఢి అవుతోంది.

కావ్య కన్యను అమ్ముకొని, అలాంటి నీచపు కూడు తినడం కంటే భార్యాబిడ్డల పోషణార్థం నాగలి పట్టి వ్యవసాయం చేసినా తప్పులేదని, అదే పెన్నిధి అన్నది ఆంధ్ర భాగవతకర్త బమ్మెర పోతన మాట, భాష వేరైనా ఇదే భావాన్ని తన అభంగాలలో తుకారాం, దోహాలలో తులసీదాసు చెప్పారు. తులసీదాస విరచిత హనుమాన్ చాలీసాలో... ఆంజనేయుడి గొప్పతనాన్ని వర్ణిస్తూ 'అష్టసిద్ధి నవనిధికే దాతా' అంటాడు. ఆ నిధులేవంటే.... ధైర్యం, సత్యం, దయ, కరుణ, ప్రేమ, ఆప్యాయత, అనురాగం, ఆదరణ, సేవ. ప్రతివారూ కోరుకోవాల్సిన నవనిధులివి.

లలితాసహస్ర నామ స్తోత్రంలో ఆయమ్మ భక్తుల కోరికలను తీర్చే గొప్ప నిధి (భక్తనిధి నియంత్రి నిఖిలేశ్వరి...) అంటారు. ఎన్నో సంపదలను ప్రసాదించే ఆ జగజ్జనని నివసించేది మణిద్వీపంలోనట. ఆ నిధులన్నీ అక్కడే ఉన్నాయట. అయితే శాశ్వతానందాన్ని ప్రసాదించే అమ్మవారే ఎదురుగా ఉంటే, ఇక భౌతిక సంపదలెందుకు? అంతకన్నా గొప్పవైన జ్ఞానం, వైరాగ్యం, సంతృప్తి, నిష్ఠ, భక్తి, సత్సంగం, సాలోక్యం, సత్సంకల్పం, పారలా విద్య అనే నవనిధులు పుష్కలంగా ఉండే ఆయమ్మ సన్నిధే గొప్ప పెన్నిధి.

డబ్బుతో పాటే దుర్గుణాలూ వస్తాయన్న వేమన హెచ్చరికను గమనిస్తే- మనకు కావాల్సిన 'నిధి' అది కాదని అర్థమవుతుంది!.

# మహిళా సాధికారతతోనే అభివృద్ధి

### దసరా ఉత్సవ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన గంటా





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మహిళా సాధికారిత ద్వారానే సమాజం అభివృద్ధి చెందగలదని భీమిలి శాశన సభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్స్ ఎరీనాలో మహవీర్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవ్ ఎగ్జిబిషన్ ను శనివారం ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూమహిళలు ఎగ్జిబిషన్ నిర్వహించడం తో పాటు . ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రియదర్శిని ఓల్టేజ్ హెూం పునర్నిర్మాణానికి ఇవ్వాలని మంచి ఆలోచన చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. 260 మంది మహిళలు సభ్యులుగా ఉన్న ట్రస్ట్ ప్రతి ఏడాది నిర్వహించే ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం ప్రశంసించదగ్గ విషయం అని ఆయన అన్నారు.మహిళలు తయారు చేసిన 60 కి పైగా వస్తువులు, ఆహార ఉత్పత్తుల స్టాల్స్ ను సందర్శించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షురాలు సునీత రెకేచ, కార్యదర్శి దివ్య లల్వాని, ఫ్యాన్సీ జైన్, నిర్మల హిరావత్, సుభోద్ రెకేచ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ శిక్షణ తరగతులు ప్రారంభం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలకు(ఎన్ఎంఎంఎస్ )గాను స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. చిట్టివలస ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభమయిన తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్నూరు మురళీ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా విద్యార్థుల ఉన్నతికి ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్విరమం గా సేవలు అందించడం అభినందనీయం అని అంటూ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. సొసైటీ అధ్యక్షులు దత్తి ఈశ్వరరావు సొసైటీ లక్ష్యాలను, ఆశయాలను వివరిస్తూ, ఇంతవరకు ఎన్ఎంఎంఎస్ కు వందలాది విద్యార్థులు ఎంపిక అయి పురోగతి సాధించారని అన్నారు. ఈ సందర్భం గా ఆయన ఎన్ఎంఎంఎస్ పుస్తకాల కొనుగోలుకు గాను సొసైటీ కి 10 వేల రూపాయిలను ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమం లో సొసైటీ వ్యవస్థాపకులు గంటాన మోహనరావు, ప్రధానకార్యదర్శి రేఖ అప్పారావు, డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, త్రినాధ్, రైల్వే ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విమల, శిక్షకులు పక్కి నాగేశ్వరావు, ఎల్ ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఒప్పంద కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

### ఈ నెల 15 నుంచి ఉద్యమం ఉధృతం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వైద్య విభాగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని కార్మికులపై వేధింపులు ఆపాలనిఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారంఎన్టీఆర్ వైద్య విభాగ ఒప్పంద కార్మికుల సంఘం అధ్వర్యంలో కార్మికులు 14రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే... బిల్లులు రాలేదని, అందుకే ఇవ్వలేదని సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మారిన తరుణంలో కొన్నిచోట్ల ఒప్పంద కార్మికులపై రాజకీయ వేధింపులు పెరిగాయని తెలిపారు.అలాగే 15 తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తున్నామని అందులో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా కార్మిక శాఖ అధికారులకు ప్రజా ప్రతినిధులకు సమ్మె నోటిస్ లు యిచ్చి సమ్మెకువెళుతున్నట్లు లక్ష్మణ తెలిపారు. కార్యక్రమంలో, నూకరాజు, సంతోష్, కిరణ్, అడవి రాజు, రామ్ ప్రసాద్, వర లక్ష్మి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి మహోత్సవం లో పాల్గొన్నవంశీకృష్ణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో జరిగిన వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 55 వార్డ్ అక్కయ్యపాలెం, 33 వార్డ్ లో నీలమ్మ వేపచెట్టు వద్ద జరిగిన మహా అన్న సమారాధన, 31 వార్డ్ సరస్వతి పార్క్ వద్ద జరిగిన అన్న సమారాధన, 29 వార్డ్ గోకుల్ పార్క్ వద్ద, వేంకటేశ్వర కాలనీ వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డ్ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

అదేవిధంగా పూర్ణ మార్కెట్ వర్తక సంఘం సెక్రటరీ గంగాడ గోవింద్ ఆధ్వర్యంలో వినాయక మహోత్సవాలు పురస్కరించుకొని వినూత్నంగా ప్రేమ సమాజంలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి చేతులమీదుగా వృద్ధులకు చీరలు ,నైట్ వస్త్రాలు ,పళ్ళు,



స్వీట్స్ ను అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రేమ సమాజంలో మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గోవిందుని అభినందించారు. అదేవిధంగా మరింత మంది ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో స్థానిక నేతలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# సిఎం, ఎక్సైజ్ మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేఖం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్ర పటాలకు శనివారం పాలాభిషేఖం నిర్వహించబడినది. ఈ సందర్భం గా ఆ శాఖ సి ఐ రామకృష్ణ మాట్లాడుతూ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ను రద్దు పరిచి తిరిగి ఆ శాఖను ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖగా మారుస్తు ప్రభుత్వం నిర్ణయం తీసికోవడం హర్షణీయం అని అన్నారు. కార్యక్రమం లో ఎస్ ఐ పి చిన్నం నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో హిందీ భాషభివృద్ధి చేయడమే మండలి లక్ష్యం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి, తగరపువలస ప్రాంతాల్లో గల విద్యార్థుల్లో హిందీ భాషాభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని భీమిలి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు అన్నారు. దక్షిణ ప్రాంత హిందీ ప్రచార సభ(చెన్నై ) ఆధ్వర్యంలో భీమిలి లో గల జీవీఎంసీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హిందీ పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలను పరీక్షల నిర్వహణ పర్యవేక్షకునిగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు, నిర్వాహకులుగా జయసుధ, సుధా సునీత లు వ్యవహరించారు.అనంతరం కృష్ణారావు ఆయన మాట్లాడుతూ హిందీ పరీక్షలు అయినా రాష్ట్ర భాష విశారద పూర్వర్థ, ఉత్తరార్థ, రాష్ట్ర భాష ప్రవీణ పూర్వార్థ, ఉత్తరార్థ,ప్రవేశిక పరీక్షలకు మొత్తం 37 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన అన్నారు. విద్యార్థులకు తమ మండలి ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా ఉచితం గా శిక్షణ ఇస్తున్నామని ఆయన అన్నారు.

# ప్రాణం పోసే ప్రథమ చికిత్స




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే ని పురస్కరించుకొని విశాఖపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ వై శివ నాగేంద్ర రెడ్డి సూచనల మేరకు వి ఎస్ క్రిష్ణ డిగ్రీ కాలేజ్ మరియు పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రెడ్ క్రాస్ సెక్రటరీ పి రవికుమార్ మాట్లాడుతూ ప్రథమ చికిత్స యొక్క పాత్ర గురించి ప్రజలలో అవగాహన కల్పించుట కొరకు ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రాస్ సొసైటీలు 2000 సం. నుండి ప్రతి ఏటా సెప్టెంబర్ రెండవ శనివారం నిర్వహించాలని నిర్ణయించాయి. తీవ్ర ప్రమాదం జరిగినప్పుడు గోల్డెన్ పిరియడ్ గా పరిగణించే మొదటి 10 నిమిషాలు ప్రాణాన్ని రక్షించుటకు ఉపయోగించే మెళకువలు అన్ని ప్రథమ చికిత్స శిక్షణలో రెడ్ క్రాస్ ద్వారా నేర్పిస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్, ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ ఎండి రెహమతుల్లా మాట్లాడుతూ ప్రథమ చికిత్స శిక్షణలో భాగంగా ప్రమాదం జరిగినప్పుడు రక్తస్రావాన్ని తగ్గించుటకు మరియు ఎముకలు విరిగినప్పుడు నొప్పి నుండి ఉపశమనం పొందుటకు కట్లు కట్టడం, గుండెపోటు, కరెంట్ షాక్, నీటిలో మునిగిపోవడం వంటి ప్రమాదాలు జరిగి స్పృహ కోల్పోయి శ్వాస లేదా గుండె ఆగిపోయినప్పుడు కార్డియో పల్మోనరీ రిససిటేషన్ (సి పి ఆర్) చేసి ప్రాణాలు రక్షించడం, పాముకాటు, వడదెబ్బ, విషప్రయోగం ద్వారా షాక్ కి గురైనప్పుడు రక్షించే పద్ధతులు, సాధారణ వస్తువులతో స్ట్రెక్చర్స్ తయారు చేయడం, ప్రమాద సమయంలో బాధితున్ని ఎత్తుకునే పొజిషన్స్ వంటి అనేక విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పిఆర్ఓ ఎస్ కె ఎల్ రావు, కౌన్సిలర్ పాగోటి రాంబాబు, వి ఎస్ క్రిష్ణ కాలేజ్ ప్రిన్సిపల్ విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ మరియు సహచర సిబ్బంది, ఆదర్శ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ థియోఫిలస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లకు రూ.48వేలు విరాళం



**విజయనగరం:** అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ.48వేల విరాళాన్ని ఎంఎల్ఏ పూసపాటి అదితీ విజయలక్ష్మి గజపతిరాజు అందించారు. ఈ మొత్తానికి చెందిన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు శనివారం అందజేశారు. ఈ మొత్తంలో డాక్టర్ జెవిఎస్ పట్నాయక్ రూ.25,000, స్థానిక రెండో డివిజన్ కు చెందిన వొల్చేటి శ్రీలక్ష్మి రూ.3,000, అద్దేపల్లి వెంకటపతిరాజు, విజయలక్ష్మి రూ.10,000, పులపర్తి గణపతి వెంకట లక్ష్మి నరసింహ రూ.10,000ను సమకూర్చారు. ఇప్పటివరకు అన్న క్యాంటీన్ల నిర్వహణకు తమ ద్వారా మొత్తం రూ.8,51,369 సమకూర్చినట్లు ఎంఎల్ఏ అదితి తెలిపారు.

# స్నాక్స్ గా వేరుశనగలు తింటే ఏం జరుగుతుంది?



వేరుశనగలు భారతీయులకు చాలా ఇష్టమైన ఆహారం. వేరుశనగలను స్వీట్లు, వివిధ రకాల వంటల తయారీలో మాత్రమే కాకుండా స్నాక్స్ గా కూడా తింటారు. సాధారణంగా ఉడికించిన లేదా వేయించిన వెరుశనగలను స్నాక్స్ లాగా తీసుకుంటారు. వేరుశనగలలో ప్రోటీన్, కొవ్వుతో పాటూ బోలెడు పోషకాలు కూడా ఉంటాయి. వీటిని రోజూ స్నాక్స్ సమయంలో తింటే ఏం జరుగుతుందంటే..

**బరువు..**వేరుశనగలు లేదా వేరుశనగ వెన్న తీసుకోవడం వల్ల బరువు తగ్గచ్చు. వారానికి కనీసం రెండుసార్లు అయినా వేరుశనగలు తినేవారిలో ఊబకాయం తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేరుశనగలు తినడం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంటుంది. తద్వారా అతిగా తినడం తగ్గి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**కొలెస్ట్రాల్..**రోజూ వేరుశనగలు తింటూ ఉంటే కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. వేరుశనగలో మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు.. ముఖ్యంగా ఒలేయిక్ ఆమ్లం ఉంటాయి. ఇవి చెడు కొవ్వును తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ పెరగడంలో సహాయ పడతాయి. ఇది కరోనరీ ఆర్టరీ వ్యాధిని నివారిస్తుంది. ఆరోగ్యకరమైన లిపిడ్ ప్రొఫైల్ ను ప్రోత్సహించి స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**యాంటీ ఏజింగ్..**ఉన్న వయసు కంటే మరింత యవ్వనంగా కనిపించాలంటే వేరుశనగలు తినాలి. వేరుశనగలలో విటమిన్-సి ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి అవసరం. కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా యవ్వనంగా ఉండటంలో సహాయపడతాయి.

**క్యాన్సర్..**వేరుశనగలలో పాలీ ఫెనోలిక్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి పి-కౌమారిక్ యాసిడ్, కార్సినోజెనిక్ నైట్రోసమైన్ల ఏర్పడటాన్ని పరిమితం చేయడం ద్వారా కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వేరుశనగలలో రెస్వెరాట్రాల్ కూడా ఉంటుంది. ఇది క్యాన్సర్లు ఇతర వ్యాధులు రాకుండా చేస్తుంది.

**స్ట్రోక్..**వేరుశనగలలో ఉండే రెస్వెరెట్రాల్ రక్తనాళాలలో పరమాణు విధానాలను మార్చడం, వాసోడైలేటర్ హార్మోన్ అయిన నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర నియంత్రణను సానుకూలంగా ఉంచుతుంది.

**నిరాశ..**వేరుశనగలలో ఉండే ట్రిప్టోఫాన్ సెరోటోనిన్ విడుదలను పెంచుతుంది. ఇది డిప్రెషన్ తో పోరాడటానికి సహాయపడుతుంది. తక్కువ సెరోటోనిన్ స్థాయిలు తరచుగా నిరాశకు కారణం అవుతాయి.

# రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగితే ఏం జరుగుతుందంటే..!

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

ఏడాదికి ఒకసారి ఈ 6 రకాల రక్త పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యం సేఫ్..!

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105,కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు,ఫైబర్.. 3 గ్రాములు,చక్కెరలు.. 14 గ్రాములు ప్రోటీన్.. 1గ్రాము,సోడియం.. 1.18 మి.గ్రా,పొటాషియం.. 4.22మి.గ్రా,అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

# గోరు వెచ్చని నీళ్లలో నెయ్యి కలిపి తాగితే కలిగే లాభాలు ?

ఉదయాన్ని గోరు వెచ్చని నీటితో ప్రారంభించే వారు చాలామంది ఉన్నారు. మరికొందరు ఉదయాన్నే నిమ్మరసం నీరు, తేనె, గ్రీన్ టీ, జీలకర్ర నీరు వంటి పానీయాలతో మొదలు పెడుతుంటారు. ఉదయాన్నే ఇలాంటి పానీయాలు తీసుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్లు తొలగిపోవడమే కాకుండా ప్రేగులు శుభ్రపడతాయి. మలబద్ధకం, జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి. అయితే ఉదయాన్నే గోరు వెచ్చని నీటిలో దేశవాళీ ఆవు నెయ్యిని ఒక స్పూన్ కలుపుని తాగడం వల్ల కూడా అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. ఇది ఫ్రాక్చర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలకు సంబంధించిన సమస్యలు రాకుండా చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ మూత్రం, మలం సహాయంతో బయటకు రావడంలో ఇది సహాయపడుతుంది. గోరు వెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగుతూ ఉంటే చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. మెరిసే చర్మం సొంతమవుతుంది.

వాడిపోయిన, పొడిబారిన చర్మం కలవారు ప్రతిరోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగుతుంటే చర్మం మృదువుగా ఉంటుంది.

కీళ్ల నొప్పులతో బాధపడేవారు నెయ్యి కలిపిన గోరువెచ్చని నీరు తాగితే కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది.గోరు వెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగితే జీవక్రియ మెరుగవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు తగ్గుతాయి.

నెయ్యిని వేడి నీటిలో కలిపి తాగితే శరీరం డిటాక్స్ అవుతుంది. శరీరంలో మలినాలు, వ్యర్థాలు, విషపదార్థాలు తొలగిపోతాయి. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగడం వల్ల వేగంగా బరువు తగ్గవచ్చు. మధుమేహం ఉన్నవారు గోరు వెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగితే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది.

# వెన్ను నొప్పి ఈ ఆసనం తోమాయం

యోగాసనాల్లో అనుసరించే వేర్వేరు భంగిమల వల్ల వేర్వేరు ఆరోగ్య ప్రయోజనాలు దక్కుతాయి. అవేంటంటే.

**భరద్వాజాసనం:** ఈ ఆసనంతో వెన్నెముక, కటి కండరాలు, ఎముకలు బలపడతాయి.

**సేతుబంధనం:** మెదడును నెమ్మదించి, అలసిన కళ్లకు ఉపశమనాన్నిస్తాయి.

**మార్జర్యాననం:** వెన్ను, ఉదరంలోని అవయవాలు మర్దన అవుతాయి.



**అథోముఖ శవాసనం:** పూర్తి శరీరం ఉల్లాసభరితమవుతుంది.

**అగ్నిస్థంభాసనం:** సయాటిక్ నరంతో సంబంధమున్న పిరుదుల కండరాలు సాగుతాయి.

**అర్థ మత్స్యేంద్రాసనం:** వెన్నును బలపరిచి, ఆకలిని పెంచే అవయవాలను ప్రేరేపిస్తుంది.

**అర్థచంద్రాసనం:** కాళ్లు, మడమలు బలపడతాయి.

**దనురాసనం:** నడుము కింది భాగం, చేతులు శక్తివంతమవుతాయి.

**వెన్ను నొప్పి మాయం!**

ఎక్కువ సమయంపాటు కూర్చునే ఉండడం, కూర్చునే భంగిమలో పొరపాట్లు, వెన్ను ముందుకు వంచి కూర్చోవడం మొదలైన అలవాట్ల వల్ల వెన్నుముకలోని పూసలు పట్టు తప్పడం, అరిగిపోవడం, తొలగడం లాంటి సమస్యలు మొదలవుతాయి. దాంతో చేతులు, కాళ్లు లాగడం, వెన్ను నొప్పి వేధిస్తాయి. ఈ తిప్పలు తప్పాలంటే సుప్తమత్స్యేంద్రాసనం సాధన చేయాలి. అదెలాగంటే...

వెల్లకిలా పడుకుని చేతులు నేల మీద చాపి ఉంచాలి.

కుడి కాలును మడిచి, ఎడమ కాలి మీదుగా శరీరం పక్కకు వంచి, నేలను తాకించాలి.

నేలను తాకిన కుడి కాలును ఎడమ చేత్తో పట్టుకోవాలి.

చేస్తున్నప్పుడు నడుము కింది భాగం మాత్రమే కదలాలి. అంతేగానీ శరీరం మొత్తం కాలుతోపాటు కదపకూడదు.

ఈ భంగిమలో అరగంటపాటు ఉండి రెండోవైపు సాధన చేయాలి.

ఆసనం పూర్తయిన తర్వాత కాళ్లు రెండు నేలకు ఆనించి పడుకుని, నెమ్మదిగా పైకి లేవాలి.

# నెయ్యి వలన ఉపయోగాలు



చర్మ సంరక్షణలో ఆయుర్వేదాన్ని చాలా ఏళ్లుగా ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదంలో ఉన్న చాలా పద్ధతులు చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. ఈ మధ్య కాలంలో శత ధౌత ఘృత చాలా వైరల్ అవుతోంది. ఇది ఆయుర్వేద పద్ధతికి చెందిన ఒక అద్భుతమైన శక్తివంతమైన చర్మ సంరక్షణ పద్ధతి అని చాలా మందికి తెలుసు. కానీ దీని వల్ల కలిగే లాభాలు ఏంటి?

పురాతన కాలం నుండి పాచుర్యంలో ఉన్న శత ధౌత ఘృత చర్మానికి పునరుజ్జీవాన్ని ఇస్తుంది. ఇది చర్మానికి అత్యంత శక్తివంతమైన పదార్థం. నెయ్యిని 100సార్లు కడగడం ద్వారా నెయ్యి మృదువుగా, తేలికగా మారుతుంది. దీన్ని తయారు చేయడం చాలా ఓపికతో కూడిన పని.

శత ధౌత ఘృత ఒక పద్ధతి ప్రకారం తయారుచేస్తారు. నెయ్యిని వరుసగ 100సార్లు కడుగుతారు. ఈ 100 సార్లలో కూడా నీరు మార్చిన ప్రతిసారీ నెయ్యిని సుమారు 100సార్ల వరకు శుద్ధి చేస్తారు. ఇది మంచి మాయిశ్చరైజర్ గా పని చేస్తుంది. ఇది చర్మం పోషక లక్షణాలను మెరుగుపరుస్తుంది.

ఆయుర్వేదంలో వాత, పిత్త, కఫ దోషాలను ప్రధానంగా చెబుతారు. ఈ దోషాలను సమతుల్యంగా ఉంచడంలోనూ.. దోషాలను శాంతింపజేయడంలోనూ శత ధౌత ఘృత సహాయపడుతుంది. అన్ని రకాల చర్మ తత్వాలకు ఇది పని చేస్తుంది. చర్మ వ్యాధులను తగ్గిస్తుంది.

. గాయాలు, కాలిన గాయాలు, చికెన్ పాక్స్, మచ్చలు, హెర్పెస్, లెప్రసీ, ఇతర చర్మ వ్యాధుల చికిత్సకు శత ధౌత ఘృత సహాయపడుతుంది. శత ధౌత ఘృత ను ప్రతి రోజూ ఉపయోగించడం వల్ల చర్మం చాలా ఆరోగ్యంగా మారుతుంది. ఎలాంటి మార్కెట్ ఉత్పత్తులు దీని ప్రభావం ముందు పని చేయలేవు. రాగి పాత్ర సహాయంతో దీన్ని ఇంట్లోనే సులువుగా తయారు చేసుకోవచ్చు.

# తల్లిదండ్రులు రోజూ పిల్లల చేతఈ పనులు చేస్తుంటే చాలు.. జ్ఞాపకశక్తి మెరుగ్గా ఉంటుంది..!

ఒత్తిడి, ఆందోళన ప్రజల మానసిక ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. వీటి ప్రభావం మెదడు మీద, జ్ఞాపకశక్తి మీద కూడా ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల చాలా విషయాలను మర్చిపోతుంటారు. పెద్దలు మాత్రమే కాదు.. పిల్లలు కూడా ఆందోళన, ఒత్తిడి అనుభవించడం ఈ మధ్య కాలంలో సాధారణం అయ్యింది. దీని కారణంగా పిల్లలు చదివిన విషయాలు గుర్తుంచుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. పిల్లల జ్ఞాపకశక్తి మెరుగ్గా ఉండాలంటే తల్లిదండ్రులు రోజూ కొన్ని పనులు అలవాటు చెయ్యాలి.

**ధ్యానం..**

బిజీ లైఫ్ లో మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి రోజుకు కనీసం 10 నిమిషాలు అయినా ధ్యానం చేయించాలి. ఇది పిల్లలలో ఏకాగ్రత పెంచుతుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది.

**బ్రెయిన్ గేమ్..**

జ్ఞాపకశక్తిని బలోపేతం చేయడానికి చెస్, సుడోకు, పజిల్ సాల్వింగ్ వంటి ఆటలు ప్రాక్టీస్ చేయించాలి. ఇది జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది. సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది.

**వ్యాయామం..**

శారీరక వ్యాయామం శరీరాన్నే కాకుండా మనసును కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రీడలు, స్కిప్పింగ్, యోగా, సైక్లింగ్ వంటివి బాగా సహాయపడతాయి.సమయ పాలన..

పిల్లలు క్రమశిక్షణతో క్రమశిక్షణతో ఉండాలంటే సమయపాలన చాలా అవసరం. ఒక పనిని ఒక నిర్ణీత సమయానికి చేయడం వల్ల పిల్లలు ఒత్తిడి లేకుండా ఉంటారు. చదువు మీద కూడా దృష్టి పెడతారు.

**జ్ఞాపకశక్తి ఇలా పెంచుకోవచ్చు..**

వ్యాయామం క్రమం తప్పకుండా చేస్తుంటే మెదడుకు ఆక్సిజన్ బాగా అందుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

జ్ఞాపకశక్తి మెరుగ్గా ఉండాలంటే నిద్ర కూడా బాగుండాలి. మెదడుకు విశ్రాంతి లభించడం ద్వారా జ్ఞాపకశక్తి బలోపేతం అవుతుంది.

ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. మెదడుకు పోషకాలు బగా అందితే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.



# ఈ 7 తప్పులు చేస్తే తొందరగా ముసలి వాళ్ళు అవుతారు

అకాల వృద్ధాప్యాన్ని నివారించడానికి దూరంగా ఉంచవలసిన ఆహారాలు ఏంటో తెలుసుకుంటే.

**చక్కెర ఆహారాలు..** చక్కెర కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి కారణమవుతాయి. ఇది చర్మంలోని కొల్లాజెన్, ఎలాస్టిన్ను దెబ్బతీస్తుంది. ఇది చివరికి చిన్న వయసులోనే చర్మం ముడతలు పడటానికి దారితీస్తుంది.



**ఉప్పగా ఉండే ఆహారాలు..** ఉప్పగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరం నీటిని నిలుపుకునేలా చేస్తుంది, దీని వలన కళ్ల చుట్టూ ఉబ్బి ఉంటుంది.

**కాఫీ..** ఎక్కువ మోతాదులో కాఫీ తాగడం వల్ల డీహైడ్రేషన్ కు కారణమవుతుంది. చర్మం డల్గా, ముడతలు పడినట్లుగా కనిపిస్తుంది.

**ప్రాసెస్ చేయబడిన ఆహారం..** ప్రాసెస్ చేయబడిన ఆహారాలు ట్రాన్స్ ఫ్యాట్ తో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది కొల్లాజెన్ను దెబ్బతీస్తుంది. తద్వారా ఉన్న వయసు కంటే పెద్దవారిగా కనిపిస్తారు.

**స్పైసీ ఫుడ్స్..** స్పైసీ ఫుడ్స్ రుచిలో గొప్పగా ఉన్నప్పటికీ అవి రోసేసియా వంటి చర్మ సమస్యలకు దారితీస్తాయి. కారం ఎక్కువ తింటే చర్మం డల్ గా, కాలక్రమేణా అరిగిపోయేలా చేస్తుంది.

**ప్రాసెస్ చేసిన మాంసం..** ప్రాసెస్ చేసిన మాంసంలో ప్రిజర్వేటివ్లు ఉంటాయి. ఇవి చర్మం కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయి.

**ఆల్కహాల్..** ఆల్కహాల్ శరీరంలో డీహైడ్రేషన్ కు కారణమవుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని బలహీనపరుస్తుంది, ఇది తక్కువ వయసు వారిలా కనిపించేలా చేస్తుంది.

# ఆనందనవమి ప్రత్యేకత

ప్రపంచాన్నీ ... పరమాత్ముడిని అర్థం చేసుకోవడానికి ప్రతి వ్యక్తికి జ్ఞానం ఎంతో అవసరం. దుమ్ముచేత అద్దం కప్పబడి ఉన్నప్పుడు ప్రతిబింబం మసకగా కనిపిస్తుంది. ఆ దుమ్మును తొలగించినప్పుడు అదే ప్రతిబింబం స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే అజ్ఞానమనే తెరను జ్ఞానం చేత తొలగించినప్పుడే ప్రతి ఒక్కరు ఈ ప్రపంచాన్ని వాస్తవిక దృష్టితో చూడగలుగుతారు. అలా జ్ఞానమనేది అభివృద్ధికీ ... ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

సమాజంలో కీర్తిప్రతిష్ఠలతో కూడిన స్థానాన్ని అందించే జ్ఞానాన్ని సరస్వతీదేవి ప్రసాదిస్తుంది. ప్రశాంతమైన వదనంతో చిరునవ్వులు చిందిస్తూ కనిపించే ఆ తల్లిని ఫాల్గుణ శుద్ధ నవమి రోజున ఆరాధించాలని శాస్త్రం చెబుతోంది. అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ ఈ రోజున 'ఆనందనవమి వ్రతం' ఆచరించాలి. అమ్మవారిని ఆరాధించే విషయంలో పంచమికి ఓ ప్రత్యేకత ఉంది కనుక, ఫాల్గుణ శుద్ధ పంచమి నుంచి నవమి వరకూ ఈ వ్రతాన్ని ఆచరించవలసి ఉంటుంది.

పూజా మందిరంలో అయిదు వత్తులు గల రెండు కుందులలో దీపారాధన చేయాలి. అయిదు రోజుల పాటు అఖండ దీపం వెలిగేలా చూసుకోవాలి. అమ్మవారి వెండి ప్రతిమను ప్రతి ఉదయం పంచామృతాలతో అభిషేకించాలి. ఆ తల్లికి తెలుపు రంగు ప్రియమైనది కనుక తెల్లని పువ్వులతో అర్చిస్తూ ... నైవేద్యంగా పాయసాన్ని సమర్పిస్తూ ఉండాలి. ఈ అయిదు రోజుల పాటు ఏక భుక్తం ... నక్తం ఆచరిస్తూ వ్రతాన్ని పూర్తి చేయవలసి ఉంటుంది.

అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరంభించిన ఈ ఆనందనవమి వ్రతానికి అంతే శ్రద్ధతో దశమి రోజున ఉద్యాపన చెప్పుకోవలసి ఉంటుంది. ఈ విధంగా సరస్వతీ దేవిని ఆరాధించడం వలన ఆ తల్లి సంతోషించి ... సంతృప్తి చెంది అనంతమైన జ్ఞానాన్ని ప్రసాదిస్తుందనీ, విజయాలను చేకూరుస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

# అప్పుల నుంచి విముక్తిని కల్పించే రుద్రాక్ష

పరమశివుడి వలన ఉద్భవించిన రుద్రాక్షలు ఎంతో శక్తిమంతమైనవిగా మహిమాన్వితమైనవిగా చెప్పబడుతున్నాయి. వీటిని ధరించడం వలన అనేక రకాలైన ప్రయోజనాలు ఉన్నాయనే విషయం ప్రాచీనకాలంలోనే స్పష్టం చేయబడింది. అందువల్లనే దేవతలు ... మహర్షులు ... మునులు ... మహారాజులు వీటిని ధరిస్తూ వచ్చారు.



ఏ రుద్రాక్ష అయినా దానికి గల ముఖాలనుబట్టి దైవస్వరూపాన్నిబట్టి అధిదేవతలనుబట్టి ఆయా గుణవిశేషాలను కలిగివుంటుంది. ఆ విశేషాలనుబట్టే ప్రతిఒక్కరూ తమకి అవసరమైన రుద్రాక్షను ఎంపిక చేసుకుని ధరిస్తూ వుంటారు. ఈ నేపథ్యంలో రుణబాధల నుంచి విముక్తిని కలిగించే రుద్రాక్షగా ' త్రయోదశ ముఖి' కనిపిస్తుంది. ఇది మనోభీష్టాన్ని నెరవేర్చేదిగానే కాకుండా, అప్పుల నుంచి విముక్తిని కలిగించే శక్తిని కలిగి ఉంటుందని చెప్పబడుతోంది.

అవసరం వచ్చినప్పుడో .. ఆపద వచ్చినప్పుడో ఒక్కోసారి అప్పుచేయవలసి వస్తూ వుంటుంది. ఇస్తామని చెప్పిన సమయానికి ఆ సొమ్మును తిరిగి చెల్లించే అవకాశం లేనప్పుడు, మరోచోట అప్పుచేసి దానిని తీర్చడం చేస్తుంటారు. అప్పు చేయడం అలవాటులేని వాళ్లు కూడా ఇలా నానాఅవస్థలు పడవలసి వస్తూ వుంటుంది. ఆత్మాభిమానానికి సంబంధించిన విషయం కావడంతో తీవ్రమైన మానసిక వత్తిడికి లోనవుతుంటారు. అప్పుల బాధ నుంచి బయటపడటానికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ వుంటారు.

ఇలా రుణభారంతో సతమతమైపోయేవాళ్లు త్రయోదశముఖి రుద్రాక్షను ధరించడం వలన ఆశించిన ప్రయోజనం కనిపిస్తుందని చెప్పబడుతోంది. ఏ రుద్రాక్షనైనా ముందుగా శుద్ధిచేసి మంత్ర పూర్వకంగా దైవసన్నిధిలో ధరిస్తూ వుంటారు. అలా ధరించిన రుద్రాక్షను నియమనిష్టలను పాటిస్తూ పవిత్రంగా చూసుకుంటూ వుండాలి. అప్పుడే అది ఆరోగ్యపరంగాను ... ఆధ్యాత్మిక పరంగాను మంచి ఫలితాలను ఇస్తుందనే విషయాన్ని మరిచిపోకూడదు.

# రాష్ట్ర ఆయుష్ విభాగానికి భారీ స్థాయిలో కేంద్ర నిధులు



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) రాష్ట్రంలో ఆయుష్ సేవల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మున్నెన్నడూ లేనివిధంగా రూ.90 కోట్ల 84 లక్షలు నిధులు అందించడానికి సమ్మతి తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ఆయుష్ విభాగానికి సమాచారం అందినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ శుక్రవారంనాడు వెల్లడించారు.

సచివాలయంలో తనను కలిసిన పాత్రికేయులతో మాట్లాడుతూ....2019-24 కాలంలో ఆయుష్ విభాగానికి కేవలం రూ.38 కోట్లు మాత్రమే కేంద్ర నిధులు లభించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తమ విజ్ఞప్తి మేరకు కేంద్ర సాయాన్ని భారీగా పెంచడానికి మోదీ ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ సంవత్సరం జూలై నెలలో కేంద్ర ఆయుష్ శాఖా మంత్రి, ఉన్నతాధికారుల్ని కలిసి గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆయుష్ కార్యక్రమాలు నిర్లక్ష్యానికి గురైన తీరును వివరించి, వాటి అభివృద్ధికి తగు మేరకు కేంద్ర నిధుల్ని అందించాలని కోరినట్లు మంత్రి తెలిపారు. తమ విజ్ఞప్తిని అంగీకరించినందుకు ఆయన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో ఆయుష్ శాఖను బలోపేతం చేసేందుకు, ఆయుష్ వైద్య శాలల్లో మందుల సరఫరాకు, నిర్మాణ దశలో ఆగిపోయిన 50 పడకల ఆయుష్ ఆసుపత్రుల్ని పూర్తి చేసేందుకు, పాడుబడిన ఆయుష్ డిస్పెన్సరీల పునర్నిర్మాణానికి, వివిధ ఆయుష్ పథకాలకు, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆయుష్ కళాశాలలు మరియు ఆసుపత్రులను మెరుగుపర్చేందుకు, నూతన ప్రభుత్వ ప్రకృతి వైద్య కళాశాల నిర్మాణానికి మరియు రాష్ట్రంలోని 126 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను పటిష్టం చేసేందుకు కేంద్ర సాయాన్ని కోరినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

రాష్ట్రంలోని 90 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్ని ఎన్ ఎబిహెచ్ గుర్తింపు కోసం పంపగా, 89 కేంద్రాలకు మంజూరు లభించినట్లు మంత్రి తెలిపారు. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ ఆయుష్ కళాశాలలు ఎక్కువ సంఖ్యలో ఉండగా, మన రాష్ట్రంలో కేవలం ఒక్క ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఉన్నందున మరో కళాశాల నిర్మాణానికి కేంద్ర సాయాన్ని కోరగా, సానుకూల స్పందన లభించినట్లు మంత్రి తెలిపారు. ఈ మేరకు ధర్మవరంలో నూతన ఆయుర్వేద కళాశాలను, దాని అనుబంధ 100 పడకల ఆసుపత్రిని నిర్మించే ఆలోచన చేసినట్లు ఆయన వెల్లడించారు.

రాష్ట్రానికి ఆయుర్వేద కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి అదనంగా యూజీ మరియు పిజి సీట్ల కేటాయింపు కోరగా కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

కేంద్రం హామీ మేరకు విశాఖపట్నంలో 50 పడకల ఆయుష్ ఆసుపత్రికి రూ.8.50 కోట్లు, కాకినాడలోని ఆసుపత్రికి రూ.8 కోట్లు, ఆరోగ్య మందిరాలకు రూ.5.75 కోట్లు, ఆయుష్ కళాశాలలకు రూ. 20 కోట్లు కేంద్ర నిధులు లభించనున్నట్లు మంత్రి వివరించారు. సిబ్బంది శిక్షణ కోసం అదనంగా మరో 10 కోట్లు కావాలని కేంద్రాన్ని కోరామన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిర్వాకంపై మంత్రి ధ్వజం**

ఐదేళ్ల పాలనలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తామని నానా ఆర్భాటం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాస్తవంగా వాటి పట్ల పూర్తి నిర్లక్ష్యం వహించారని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. తమ పాలనా కాలంలో సొంత నియోజకవర్గమైన పులివెందులలో నెలకొల్పాల్సిన వైద్య కళాశాల పట్ల కూడా చిత్తశుద్ధితో పనిచేయకుండా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకొచ్చిన నెల రోజుల్లోపే జగన్ రెడ్డి అసత్య ఆరోపణలకు దిగజారారని ఆయన మండిపడ్డారు. రూ.8500 కోట్లతో 17 కళాశాలలను నిర్మిస్తామని చెప్పి అధికారంలోనుండి దిగిపోయేనాటికి కేవలం రూ.2125 కోట్ల మేరకే (25 శాతం)పనులు పూర్తి చేసినట్లు చూపి అందులోనూ కేవలం రూ. 1451 కోట్ల మేరకే(16 శాతం) చెల్లింపులు చేసిన మాజీ ముఖ్యమంత్రికి నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని సత్యకుమార్ యాదవ్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

జగన్ రెడ్డి అధికారం నుండి వైదొలగే నాటికి పులివెందుల వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించి 48 శాతం బోధనా సిబ్బంది లోటుతో పాటు 37 శాతం మేరకు ఇతర అనుబంధ బోధనా సిబ్బంది లోటు ఉందని జాతీయ వైద్య సిబ్బంది ఎత్తిచూపిందని... ఈ లోటులను తమకు లభించిన నెల రోజుల్లో కూటమి ప్రభుత్వం ఎలా పూర్తి చేయగలుగుతుందని మంత్రి ధ్వజమెత్తారు. రెండో దశలో నిర్మించాల్సిన మరో 4 కాలేజీల్లో పరిస్థితి ఇంకా దారుణంగా ఉండడంతో ఈ విద్యాసంవత్సరానికి వాటిల్లో ప్రవేశాలు చేపట్టడం కుదరలేదని... ఈ దుస్థితికి కేవలం జగన్ రెడ్డే బాధ్యుడని మంత్రి స్పష్టం చేశారు.

వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 17 ప్రభుత్వ వైద్య కళాశాలలన్నింటినీ తగు విధంగా పూర్తి చేసి విద్యార్థుల ప్రవేశాలు చేసి తీరుతామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మొదటి దశలో చేపట్టిన 5 కళాశాలలు ఇప్పటికే ముందుకు సాగుతున్నాయని, మిగిలిన వాటిని ముందుకు తీసుకుపోవడానికి తగు మార్గాలు పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. పిపిపి మోడల్, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అవకాశాలను మదింపు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కళాశాలలను మూసి వేయడానికి కుట్ర జరుగుతోందన్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు.

# గలగలా గరికపాటి..!

## నరసింహారావు జన్మదినం

(ఎలిశెట్టి సురేష్ కుమార్)

విజయనగరం, 9948546286



ఆయన.. మాటాడుతుంటే ఓ ప్రవాహం.. అక్కడ సాక్షాత్తు వాగ్దేవి ఆవాహం... వేయి పండితుల హేల.. సహస్రావధాన కేళి.. మాటల కథాకళి.. ప్రతి పలుకు చెక్కరకేళి!

గలగలా కబుర్లు.. విశేషాల గుబుర్లు.. అంశం ఏదైనా ఉండబోదు మీమాంసం.. గళం విప్పితే గడగడే.. స్వరం వినిపిస్తే గడబిడే..!

స్కూల్లో మాస్టారి పాఠం గంట కొట్టే వరకే.. ఎంత అభిమాన హీరో సినిమా అయినా శుభం కార్డు పడితే సరే.. రైలు ప్రయాణం గమ్యం చేరే దాకనే.. రాజకీయ నాయకుడి ప్రసంగం ఆదిలోనే బోరు.. చెల్లని వాగ్దానాల హోరు.. మరి గరికపాటి వారి ప్రవచనం తినే కొద్దీ తినాలనిపించే గారెల రుచి.. ఆధునిక యువతకు నచ్చే పిజ్జా.. ముసలాళ్లకు వణికించే చలిలో వెచ్చదనాల రొజ్జ.. సుగంధాలు వెదజల్లే పూల సజ్జ..! పరధ్యాస లేకుండా ప్రాసలు.. ఆయాసం ఎరుగక యాసలు.. చురకలతో కొందరికి ప్రయాసలు.. వింటున్న కొద్దీ పెరిగే జిజ్ఞాసలు..!

ఆయన బుర్రే మొబైల్ అనుకుంటే... అన్లిమిటెడ్ టాక్ టైమ్ ... వాలిడిటీ లైఫ్ టైమ్.. ఎప్పటికీ నిండని ర్యామ్.. ఎప్పటికప్పుడు మారిపోయే సెట్టింగ్స్.. చమత్కారాలు రింగ్ టోన్స్.. ఇక యాప్స్.. ఆయన నాలిక కొసల టిప్స్.. ఫొటోగ్రఫిక్ మెమరీ.. చలోక్తులు కంపల్సరీ..!

వాల్మీకిలా హమేషా రామాయణం.. వ్యాసుని కంటే తమాషాగా భారతం.. రగిలిపోయే ఆధునిక భారతం.. పగిలిపోయే అక్రమార్కుల భాగోతం.. ఎండగట్టే వాదం.. పండిపోయి నవజీవన వేదం!

ఈ వగ్గు కబుర్ల పోగు.. చిన్నప్పుడు అమ్మో..అమ్మమ్మో పోస్తుంటే వస.. వారు ఆదమరచినప్పుడు మొత్తం కొమ్మునే మింగేసి ఉంటాడు నమిలేసి కసాకస.. కాళిదాసులా అమ్మ దర్శనమై నాలికపై దస్తకతు చేసిందో.. తెనాలి లింగడిని మించి కాళికమ్మని మురిపించి మైమరపించి ఒకటికి మూడు పాత్రలే బుక్కేసాడో.. మొత్తానికి మాటలు చెబుతూనే బతికేస్తున్నాడు నాకేం భయం లేదంటూ కొండొకచో ఉతికేస్తున్నాడు..!

అమ్మ కన్న అన్నదమ్ముల్లో కడపటి వాడు.. రగిలే కుంపటి వీడు.. తొలి పాఠం నేర్పిన అమ్మ పేరెత్తకుండా ముగియదు ప్రవచనం.. అమ్మ అనే మాట ఆ చిన్నోడికి ప్రియవచనం.. సామెతలు కంఠాభరణాలు పాండిత్యానికి గుర్తింపుగా లెక్కేలేని స్వర్ణాభరణాలు.. ఎన్ని ఇచ్చినా మానడు కదా వాగ్బాణాలు..!

నరసింహారావు..అసలు పేరు ధైర్యం ఒంటి పేరు.. చాతుర్యం ఇంటి పేరు.. ధారణ బ్రహ్మరాక్షసుడు ముద్దుపేరు.. బోధన వృత్తి.. సాధన ప్రవృత్తి.. మొత్తంగా అలుపెరుగని అవధానమే ఇతివృత్తి..!

**తెలుగువారి అభిమాన అవధాని.. ప్రపంచ ప్రఖ్యాత ప్రవచనకర్త.. గరికపాటి నరసింహారావు జన్మదినం సందర్భంగా శతకోటి నమస్సులు.**

# విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఆర్థిక మంత్రి ని కలిసిన ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం న్యూఢిల్లీ లో విశాఖ ఉక్కు కర్మాగారం సమస్యలపై విన్నవించేందుకు ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ని ఎంపీ శ్రీభరత్ కలిశారు.

ఉక్కు కర్మాగారం సమస్యల పరిష్కారానికి తగిన స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, త్వరలో సానుకూల పరిణామాలు జరగనున్నాయని ఆమె హామీ ఇచ్చినట్టు శ్రీభరత్ తెలిపారు.. ఈ చర్చలు విశాఖపట్టణంలోని విశాఖ ఉక్కు భవిష్యత్తుకు మేలునిచ్చే మార్గాలను సుస్థిరం చేయనున్నాయి అని ఆయన అన్నారు..

అదనంగా, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న ప్రాధ్యాపక మరియు ఇతర ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాల్సిన అవసరాన్ని ఎంపీ శ్రీభరత్ నిర్మలా సీతారామన్ కి తెలియజేశారు.. . ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేయడానికి, మరియు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ మద్దతును ఆయన ఈ సందర్భంగా కోరారు. రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి దోహదం చేయడంతో పాటు గిరిజన విద్యార్థులకు ఉత్తమ విద్యా అవకాశాలను అందించడానికి తోడ్పడతాయి అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నిర్మూలించాలి



**పాడేరు:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగుల నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 6 నెలలకు ఒక మోతాదు మాత్రలను విద్యార్థులు అందించడం వలన రక్తహీనతను నిర్మూలించ వచ్చని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.అనంతరం శుక్రవారం పాడేరు కలెక్టరేట్ భవనంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సెప్టెంబర్ నెల 17 వ తేదీన నిర్వహించు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (డీ వార్మింగ్) జరిగే రోజు ఆ ఆల్బెండైజ్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలన్నారు. పిల్లలు, కిశోర బాలబాలికల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని శరీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 64 పి.హెచ్.సి ల పరిధి 3124 ప్రాథమిక పాఠశాలలు, యూపీ పాఠశాలలు, హై స్కూల్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ , ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ మరియు 3214 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో ప్రైవేట్ ప్రాథమిక యుపి ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఐటిఐ పాలిటెక్నిక్ ఒకేషనల్ నర్సింగ్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలలోని ఉన్న 335190 మంది విద్యార్థినీ విద్యార్థులు అందించనున్నట్లు తెలియజేసారు.

ప్రస్తుతం జిల్లా పరిధి పి.హెచ్.సి లలో 3 80, 000 మాత్రలను పంపిణీ చేయుటకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుచున్నదని ఉచితంగా అందించే ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాములు మాత్రతో సులభంగా నులిపురుగులను నిర్మూలించవచ్చు అన్నారు.

నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అల్లూరిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. జమల్ భాషా, డీ.యస్.ఓ కైలాష్, వైద్యసిబ్బంది మరియుహ్ ఆర్ బి ఎస్ కే మేనేజర్ వై. కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# రాజకీయ నిర్ణయంతోనే స్టీల్ ప్లాంట్ రక్షణ సాధ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు రాజకీయ నిర్ణయంతోనే సాధ్యమని సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు అన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ సి ఎం ఎస్ జంక్షన్ వద్ద రేపు గాజువాక లో జరిగే మహాధర్నా గోడపత్తులను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పి శ్రీనివాసరాజు మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగం తో అనేక వేలమంది తమ విలువైన భూములను త్యాగం చేస్తేనే విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్భవించిందని ఆయన అన్నారు. దీనిపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయాన్ని కేంద్రానికి వినిపించని కారణంగా కేంద్రం దీనిని కోమాలోకి నెట్టిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంపై సిపిఎం పార్టీ తన స్థాయిలో పోరాటానికి మద్దతు ఇస్తూ తన పోరాటాన్ని కొనసాగిస్తోందని ఆయన వివరించారు. అందులో భాగంగానే రేపు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గాజువాకలో ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఒత్తిడి చేసి స్టీల్ ప్లాంట్ రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారినా వారి వైఖరిలో మార్పు రాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. గడచిన 1300 రోజులుగా స్టీల్ ప్లాంట్ రక్షణకై జరుగుతున్న ఉద్యమంలో ప్రజా మద్దతును పరిగణించ కుంటే తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని కోల్పోక ముందే తక్షణం కేంద్రం పై ఒత్తిడి చేసి స్టీల్ ప్లాంట్ రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ స్టీల్ సిపిఎం, సిఐటియు నాయకులు టి వి కె రాజు, బి మహేష్, కృష్ణమూర్తి, విడివి పూర్ణచంద్రరావు, దేముడు నాయుడు, ఆర్ దుర్గాప్రసాద్, సూర్యనారాయణ, శ్రీనివాస్, సిహెచ్ వెంకట్రావు, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఓ వి రావు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబుని వారి కార్యాలయంలో కలిసి తమపై ట్రాఫిక్ పోలీసువారు కాకి చొక్క వేసుకొని ఆటో నడిపిన , ఆటో తాలూకు కాగితాలు అన్ని సక్రమంగా ఉన్న గాని కేసులు నమోదు చేసి అధిక మొత్తంలో చలానాలను వేస్తున్నారు అని వారి సమస్యలను గణబాబు దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా గణబాబు వారి సమస్యలను తెలుసుకుని సానుకూలంగా స్పందించి పరిస్కర మార్గం చూస్తానని అన్నారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):

# ప్రపంచ అత్యుత్తమ 1000 కంపెనీల్లో భారత్ నుంచి 22 సంస్థలు

ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల జాబితాను టైమ్ మ్యాగజైన్ తాజాగా విడుదల చేసింది. 'టైమ్ బెస్ట్ కంపెనీస్ 2024' పేరిట విడుదల చేసిన ఈ లిస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1000 కంపెనీలు ఉండగా.. వీటిలో భారత్‌కు చెందిన 22 సంస్థలు చోటుదక్కించుకున్నాయి. ఇందులో దేశీయ కంపెనీల జాబితాలో తొలి స్థానంలో ఏ అదానీ సంస్థనో, అంబానీకి చెందిన సంస్థనో చోటు దక్కించుకుందనుకుంటే పొరపాటే. ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది.

టైమ్ విడుదల చేసిన అత్యుత్తమ భారతీయ కంపెనీల జాబితాలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 112 ర్యాంక్‌తో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత 119 ర్యాంక్‌తో ఇన్ఫోసిస్, 134 ర్యాంక్‌తో విప్రో, 187 ర్యాంక్‌తో మహీంద్రా గ్రూప్ నిలిచాయి. బ్యాంకుల విభాగంలో 504 ర్యాంక్‌తో యాక్సిస్ బ్యాంక్ ముందంజలో ఉంది. ఆ తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 518 ర్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ 525 ర్యాంక్‌తో, కొటక్ మహీంద్రా బ్యాంక్ 551 ర్యాంక్ దక్కించుకున్నాయి. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ 646 ర్యాంక్, అదానీ గ్రూప్ 736 ర్యాంక్ సంపాదించుకున్నాయి.

ఉద్యోగుల సంతృప్తి, ఆదాయాల్లో వృద్ధి, సుస్థిరత, సమానత్వం ఆధారంగా టైమ్.. ఈ కంపెనీలకు ర్యాంకింగ్ ఇచ్చింది. 50 దేశాల్లో మొత్తం 1,70,000 మంది ఉద్యోగులపై ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీంతో పాటు 2021 నుంచి 2023 వరకు కంపెనీల వృద్ధిని పరిగణనలోకి తీసుకుంది. 2023 నాటికి కంపెనీలు 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగి ఉన్న వాటిని ఎంపిక చేసింది.

# సీబీఎస్ఈ సిలబస్ చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరంలో ఎస్ఎస్సీ బోర్డు పరీక్షలు రాసేందుకు అనుమతి

ఏపీలో గత ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం విద్యార్థులకు శాపంగా మారింది. దీంతో ఎలాంటి ప్రయోజనం లేకపోగా విద్యార్థులపై ఒత్తిడి పడుతోందని భావిస్తున్న కూటమి సర్కార్ ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ చదువుతున్న పదో తరగతి విద్యార్థులను ఈ విద్యాసంవత్సరంలో ఎస్ఎస్సీ బోర్డు పరీక్షలు రాసేందుకు అనుమతించింది. ఈ మేరకు విద్యామంత్రి కీలక నిర్ణయం ప్రకటించారు.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని వెయ్యి ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టారు. సీబీఎస్ఈ అనుబంధ స్కూళ్లుగా వీటికి గుర్తింపు తీసుకున్నారు. అయితే ఆయా స్కూళ్లలో సీబీఎస్ఈ సిలబస్ బోధన కోసం టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, సదుపాయాలు కల్పించడం వంటి సన్నాహాలు మాత్రం చేయలేదు. దీంతో ఈ కొత్త సిలబస్ లో అభ్యసించేందుకు విద్యార్థులకు ఇబ్బందులు మొదలయ్యాయి. అప్పటివరకూ ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం రాష్ట్ర సిలబస్ లో చదువుకుంటున్న విద్యార్థులు కఠినమైన సీబీఎస్ఈ సిలబస్ కు అలవాటుపడటం ఇబ్బందికరంగా మారింది.

దీంతో ప్రభుత్వం తాజాగా నిర్వహించిన అంతర్గత పరీక్షల్లో ఇలా ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ చదువుతున్న విద్యార్థుల్లో 64 శాతం మందికి పైగా ఫెయిల్ అయ్యారు. అలాగే 326 స్కూళ్లలో అయితే ఒక్కరు కూడా పాస్ కాలేదు. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించింది. ఈ ఏడాదికి సీబీఎస్ఈ చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర సిలబస్ ప్రకారం ఎస్ఎస్సీ బోర్డు పరీక్షలు రాసేందుకు అనుమతించింది. దీంతో వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరిగే ఎస్-ఎస్సీ బోర్డు పరీక్షలు రాసేందుకు వారు సిద్ధం కావాల్సి ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## కౌన్ బనేగా కరోర్‌పతి'లో పవన్ కల్యాణ్‌పై ప్రశ్న

బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హోస్ట్ గా నిర్వహిస్తున్న కౌన్ బనేగా కరోర్‌పతిలో కంటెస్టెంట్లకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు సంబంధించిన ప్రశ్న వచ్చింది. అందులో భాగంగా '2024 జూన్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఓ నటుడు డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఎవరు?' అని అడిగారు.

దీనికి ఏ, బీ, సీ, డీ ఆప్షన్లుగా పవన్ కల్యాణ్, చిరంజీవి, నాగార్జున, నందమూరి బాలకృష్ణ పేర్లు ఉన్నాయి. అయితే, కంటెస్టెంట్లకు సరైన సమాధానం తెలియకపోవడంతో వారు ఆడియన్స్ పోల్‌కు వెళ్లారు. ఆడియన్స్ అందరూ ఆప్షన్ 'ఏ'లోని పవన్ కల్యాణ్ పేరు చెప్పారు.

దాంతో కంటెస్టెంట్లు కూడా అదే ఆప్షన్ ఎంచుకున్నారు. ఈ ప్రశ్న విలువ రూ. 1.60లక్షలు కావడం గమనార్హం. సమాధానం కరెక్ట్ అయిన తర్వాత.. కంటెస్టెంట్లకు పవన్ గురించి వివరించారు హోస్ట్ అమితాబ్. దీని తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. జనసేనాని అభిమానులు ఈ వీడియోను తెగ షేర్ చేస్తున్నారు.

## వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి



ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమి, ఆ తర్వాత కీలక నేతలు పార్టీని వీడుతుండడంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులకు పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించడం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను కూడా నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలకూ స్థానచలనం కల్పించారు.

తాజాగా పార్టీకి నలుగురు కొత్త అధికార ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావులను అధికార ప్రతినిధులుగా అపాయింట్ చేశారు. ఇదే జాబితాలో ప్రముఖ యాంకర్ శ్యామలకు కూడా చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

కాగా, మొన్నటి ఎన్నికల్లో వైసీపీ తరపున శ్యామల ప్రచారం చేసిన విషయం తెలిసిందే. పిఠాపురం వేదికగా జనసేనాని పవన్ కల్యాణ్‌ను విమర్శించిన శ్యామలపై జనసేన, టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు తీవ్ర స్థాయిలో ట్రోల్స్ చేశారు. అప్పటికే ఆమె పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తోన్నప్పటికీ.. పార్టీపరంగా ఎలాంటి హోదా కూడా ఉండేది కాదు. ఇప్పుడు ఆమెకు పార్టీ అధికార ప్రతినిధిగా హోదా లభించింది. దాంతో యాంకర్ శ్యామల ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు.

## ఘనంగా సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు

### విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ హేమ సుందర్ సహా పలువురికి జాతీయ స్థాయి అవార్డుల ప్రధానం




**బెంగళూరు:** సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు శనివారం జక్కూరు లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సముదాయ భవన్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా వివిధ రంగాల్లో నిష్ణాతులు, సమాజ సేవకులను జాతీయ స్థాయి అవార్డులతో అతిథులచే ఫౌండేషన్ వ్యవస్థాపకులు

శివ రాజు సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ నేపథ్యంలో విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, గ్రేటర్ టుడే జాతీయ తెలుగు దిన పత్రిక న్యూస్ ఎడిటర్ నేమాల హేమ సుందరరావు 'భారత సేవా రత్న' అవార్డు అందుకున్నారు.

## సిఎం సహాయ నిధికి రూ.2.47లక్షల విరాళం



**విజయనగరం:** రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకొనేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2,47,435 విరాళాన్ని ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అందించారు. దీనికి సంబంధించిన చెక్కును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు శనివారం ఆయన ఛాంబర్లో అందజేశారు. ఈ మొత్తంలో అద్దేపల్లి విజయలక్ష్మి రూ.10,000, హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ రూ.1,00,000, విజయనగరం పట్టణంలోని 1వ వార్డు అయ్యప్పనగర్ చిన్నారులు రూ.5,312, 5వ వార్డులోని మహిళా కార్యకర్తలు రూ.32,000, నేతాజీ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ రూ.1,00,123 సమకూర్చినట్లు ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి తెలిపారు.

## ఏలేరు, బుడమేరు ముంపు పాపం జగన్ దేనని తేలిపోయింది: దేవినేని ఉమా



పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన జగన్ ను మీడియా ఏలేరు ప్రాజెక్టు గురించి ప్రశ్నించింది. కాలువల అభివృద్ధి పనులు చేపట్టాలంటే క్రాప్ హాలిడే ప్రకటించాల్సి ఉంటుందని, పైగా ప్రాజెక్టులో నీరు పూర్తి స్థాయిలో ఉండడంతో రైతులు పంటలు పండించుకుంటారులే అనే ఉద్దేశంతో తాము క్రాప్ హాలిడే ప్రకటించలేదని జగన్ వివరణ ఇచ్చారు. అందువల్లే తమ హయాంలో ఏలేరు పనులు చేపట్టలేకపోయామని చెప్పారు.

దీనిపై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు స్పందించారు. ఏలేరు, బుడమేరు పాపం జగన్ దేనని తేలిపోయిందని విమర్శించారు. చంద్రబాబు మొదలుపెట్టిన ఏలేరు ఆధునికీకరణ పనులు ఐదేళ్లలో తాము చేయలేదంటూ జగన్ ఒప్పుకున్నారని వెల్లడించారు. పురుషోత్తపట్నం లిఫ్ట్, బుడమేరు ఆధునికీకరణ పనులు సైతం ఆపేశారని ఉమా ఆరోపించారు.

చేసిన పాపం కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలు చెప్పడం, ఫేక్ ప్రచారాలు చేయడంలో జగన్ రెడ్డి గోబెల్స్ ను మించిపోయాడని విమర్శించారు.

అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఐదేళ్లు పట్టించుకోలేదని, చంద్రబాబు బాధితులకు అండగా ఉండడంతో జగన్ ఆందోళన చెందుతున్నాడని ఉమా ట్వీట్ చేశారు.

## లోక్ అదాలత్ తో సమస్యలకు పరిష్కారం

### జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి జిల్లా జడ్జ్ శ్రీవిద్య పేర్కొన్నారు.

కోర్టుల చుట్టూ తిరిగే పని ఉండదని సూచించారు. నేషనల్ లోక్ అదాలత్ లో భాగంగా అనకాపల్లి కోర్టులో శనివారం అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ కక్షిదారులకు పలు సూచనలు చేశారు. అనవసరమైన గొడవలు పెంచుకొని బంధుత్వాలు పోగొట్టుకోవద్దన్నారు. కోర్టు ల చుట్టూ తిరిగితే ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడతారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కక్షిదారుల ప్రయోజనార్థం నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రెండో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ విజయలక్ష్మి, అధ్యక్షులు ఎం జె వి ఎన్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ను పునర్ వ్యవస్థీకరణ చేసిన సందర్భంగా సిబ్బంది హర్షం




**విజయనగరం:** నూతనముగా ఏర్పాటైనా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సెబ్ విభాగాన్ని రద్దు చేసి జీ వో నెం.188, తే:13.09.202 ప్రకారం గతం లో మాదిరిగా ఎక్సైజ్ శాఖ ను పునర్ వ్యవస్థీకరణ చేసిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వారి ఆదేశాలు ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బివరేజెస్ కార్పొరేషన్, ఐ.ఎమ్.ఎల్. డిపొ నెల్లిమర్ల నందు జిల్లా ఎక్సైజ్ విభాగ అధికారి మరియు డిపో మేనేజరు శ్రీ ఎన్. వి. రమణ, శ్రీ ఆర్. ధనుంజయ అసిస్టెంట్ మేనేజరు అలాగే జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లో గల మధ్య నిషేధ మరియు ఆబ్కారి శాఖ అధికారి వారి కార్యాలయం విజయనగరం నందు అసిస్టెంట్ ఎక్సైజ్ సూరింటెండెంట్ శ్రీ డీ వీ జీ రాజు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు బి.జగదేశ్వర రావు, సీ హెచ్ వి ఎస్ ప్రసాద్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ లు , హెడ్ కానిస్టేబుల్స్ , కానిస్టేబుల్ లు మరియు ఆఫీసు సిబ్బంది హర్షం వ్యక్త పరుస్తూ గౌ. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ కొల్లు రవీంద్రా గారి చిత్ర పటాలకు తే:14-09-2024 న ఉదయం 11.00గం లకు పాలాభిషేకం చేసి సంబరాలు జరిపి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం జిల్లా లో గల అన్ని ఎక్సైజ్ స్టేషన్ ల లో జరిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎక్సైజ్ శాఖ పునర్ వ్యవస్థీకరణ కు సహాయ సహకారాలు అందించిన జిల్లా మంత్రి వర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాసు మరియు జిల్లా లో గల 9 మంది ఎమ్మెల్యే లకు ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేసినారు.

## 14 సెప్టెంబర్ హిందీ దినోత్సవం సందర్భంగా ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ఆన్‌లైన్ కవితా సమ్మేళనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 14 సెప్టెంబర్ 2024 ఉదయం 7 గంటలకు ఆన్‌లైన్ కవి సదస్సు నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె. విశాఖపట్నం నుంచి వి శర్మ హాజరయ్యారు. ప్రత్యేక అతిథి గౌరవనీయులైన డా. గులాబ్‌చంద్ పటేల్ గుజరాత్ నుండి హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సినీ నటుడు డాక్టర్ సునీల్ దత్ మిశ్రా అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ ఉషా అగర్వాల్ సరస్వతి వందన. విశిష్ట అతిథులకు 513 మంది కవులు గుమిగూడి 513 మంది కవులు ప్రీతి పర్మార్ వేదికపైకి పరిచయం చేశారు. డిజిటల్ సర్టిఫికెట్‌ను సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శైలేష్ వానియా శైల్ పంపిణీ చేశారు. కృతజ్ఞతా పత్రాన్ని అందించిన కిరణ్ చౌంకర్ జాతీయ గీతాలాపన 'దీవానీ' సర్టిఫికేట్‌ను తయారు చేసిన నీలేష్ రాథోడ్.

## ఏసీబీ కార్యాలయ సమీపంలో 12అడుగుల కొండచిలువ

### పట్టుకుని అడవిలో వదిలేసిన 'స్నేక్ కిరణ్'

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలోని ఏసీబీ కార్యాలయ సమీపంలో కొండచిలువ కలకలం సృష్టించింది. జీవీఎంసీ జోన్-2, 9వ వార్డు ఎండాడ-ఆదర్శనగర్ ప్రాంతంలో పంప్ హౌస్ ఉంది. శనివారం మధ్యాహ్నం పంప్ హౌస్ నుంచి నీటిని విడుదల చేసేందుకు అక్కడి ఇన్‌స్పెక్టర్ నరేష్ కిందకు దిగాడు. 12అడుగుల కొండచిలువ అక్కడ కనిపించడంతో బెంబేలెత్తిపోయాడు. తేరుకునేలోపే కింద పడిపోయాడు. సిబ్బంది అప్రమత్తమై నరేష్‌ను పైకి లేపి, అనంతరం కొండచిలువ సమాచారాన్ని పాములు పట్టే స్నేక్ కేచర్ కిరణ్‌కు సమాచారమిచ్చారు. కిరణ్ అక్కడకు చేరుకుని పామును పట్టుకుని, అనంతరం అడవిలో వదిలేశాడు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. నగరం నడిబొడ్డున అంతపెద్ద పాము కనిపించడంతో సిబ్బంది గుండెల్లో రైళ్లు పరిగెట్టాయి.



పామును పట్టుకున్న కిరణ్‌ను అక్కడి వారంతా అభినందించారు.

## వరద బాధితుల సహాయార్థం మాజీ సైనికుల విరాళం

**విజయనగరం:** విజయవాడ వరద బాధితులను ఆదుకొని తమ వంతు సహాయాన్ని అందించేందుకు మాజీ సైనికులు ముందుకు వచ్చారు. జిల్లాలోని నేతాజీ మాజీ సైనికుల సంఘం సభ్యులు వరద బాధితుల సహాయార్థం రూ.1,00,123 విరాళంగా అందజేశారు.

ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును సంఘం ప్రతినిధులు శనివారం జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్ కు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.

జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు పి గుణాకర్, ఉపాధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి మన్మథ రావు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం-దుర్గ్ వందేభారత్ రైలుపై రాళ్ల దాడి.. ఐదుగురి అరెస్టు

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ల దాడి జరిగింది. ట్రయల్ రన్ జరుగుతుండగా కొందరు ఆకతాయిలు రాళ్లు విసరడంతో రైలు అద్దాలు దెబ్బతిన్న ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని బగ్బాహారా రైల్వేస్టేషన్ పరిధిలో దుర్గ్-విశాఖపట్నానికి రాకపోకలు సాగించనుంది. ఈ ఘటనలో ఐదుగురుని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాళ్ల దాడి వల్ల మూడు బోగీల అద్దాలు దెబ్బతిన్నాయి. దీనిపై సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులది బాగ్బహారా ప్రాంతమని తెలిపారు. ఇదిలాఉంటే.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు కొత్తగా రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. వీటిని ఈనెల 16న అహ్మదాబాద్ నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. రెండు రైళ్లలో ఒకటి తెలంగాణలోని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పుర్ మధ్య.. మరోటి ఏపీలోని విశాఖపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ మధ్య రాకపోకలు సాగించనున్నాయి.

విశాఖపట్నం-దుర్గ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మూడు రాష్ట్రాల్లో సేవలు అందించనుంది. దుర్గ్‌లో ఉదయం 5.45కి బయల్దేరే రైలు- రాయ్‌పుర్ 6.08, మహాసముంద్ 6.38, ఖరియార్ రోడ్ 7.15, కాంతబంజి 8.00, తిత్లాగఢ్ 8.30, కేసింగా 8.45, రాయగడ 10.50, విజయనగరం 12.35, విశాఖపట్నం మధ్యాహ్నం 1.45కి చేరుకుంటుంది.

విశాఖపట్నంలో మధ్యాహ్నం 2.50కి బయల్దేరే ఈ రైలు విజయనగరం 3.33కి, దుర్గ్‌కి రాత్రి 10.50కి చేరుకుంటుంది. 565 కి.మీ. దూరాన్ని ఈ రైలు 8 గంటల్లో చేరుకోనుంది.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైలం మల్లన్నకు చోటు

దృవీకరణ పత్రాన్ని అందుకున్న ఆలయ ఈవో పెద్దిరాజు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. శ్రీశైలం ఆలయ విస్తీర్ణం, అలాగే ఆలయంలోని నంది విగ్రహానికి ఉన్న చరిత్ర, పురాతన పరంగా, ఆధ్యాత్మికంగా, పౌరాణిక ప్రాముఖ్యత కల్గి ఉన్నందున ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఈ ఆలయానికి చోటు లభించింది. ఈ ఆలయానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ధృవీకరణ పత్రం అందింది. ఈ ధృవీకరణ పత్రాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆలయ ఇవో పెద్ది రాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాయింట్ సెక్రటరీ అల్లాజీ ఎలియజర్ అందజేశారు. గతంలోనూ ఈ దేవస్థానం ఏడు విభాగాలకు ఐఎస్ఓ ద్వారా దృవీకరణ పత్రం అందుకుంది. ఇక, కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవారి ఆలయం నిత్యం భక్తుల రద్దీతో కిటకిటలాడుతుంటుంది. శివరాత్రి, ఉగాది ఉత్సవాల సమయంలో రికార్డు స్థాయిలో భక్తులు తరలి వస్తుంటారు.

## పోర్ట్ బ్లెయిర్ నగరం పేరు మార్చిన కేంద్రం... ఇక నుంచి శ్రీవిజయపురం

కేంద్ర పాలిత ప్రాంతం అండమాన్ అండ్ నికోబార్ దీవుల రాజధాని పోర్టు బ్లెయిర్ పేరు మారింది. ఇక నుంచి పోర్టు బ్లెయిర్ ను శ్రీవిజయపురం అని పిలవాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్రం నిర్ణయించినట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఓ ప్రకటనలో తెలిపారు.

పోర్టు బ్లెయిర్ అనే పేరు వలసవాద పోకడలను సూచిస్తోందని, శ్రీవిజయపురం అనే పేరు మన స్వాతంత్ర్య సమర విజయాన్ని, అండమాన్ నికోబార్ దీవుల ప్రత్యేక పాత్రకు ప్రతిబింబంలా నిలుస్తుందని వివరించారు. అండమాన్ నికోబార్ దీవులకు దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, చరిత్రలోనూ అసమానమైన స్థానం ఉందని అమిత్ షా కీర్తించారు.

ఈ దీవుల ప్రాంతం ఒకప్పుడు చోళులకు నౌకా స్థావరంగా ఉందని వెల్లడించారు. ఇవాళ భారత్ కు వ్యూహాత్మకంగా కీలక స్థావరంగా మారిందని అమిత్ షా పేర్కొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ మొట్టమొదటిసారిగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది కూడా ఇక్కడేనని వెల్లడించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరసావర్కర్, ఇతర సమర యోధులను నిర్బంధించింది ఇక్కడి సెల్యులర్ జైలులోనే అని అమిత్ షా వివరించారు.

## సీఎం చంద్రబాబుకు రూ.4 కోట్ల భారీ విరాళం అందించిన భాష్యం విద్యాసంస్థల చైర్మన్

ఏపీలో వరద బాధితుల సహాయార్థం దాతలు భారీ విరాళాలతో ముందుకు వస్తున్నారు. తాజాగా,భాష్యం విద్యాసంస్థల యాజమాన్యం రూ.4 కోట్ల భారీ విరాళం ప్రకటించింది. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళం తాలూకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు అభినందనలు తెలిపారు.

**నేడు విరాళాలు అందించిన దాతల వివరాలు...**

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ-రూ.3 కోట్లు
ఏపీ రైస్ మిల్లర్ల సంఘం- రూ.2 కోట్లు
బెకామ్ ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్- రూ.1.25 కోట్లు
విశాఖ పోర్ట్ ట్రస్ట్- రూ.1 కోటి
తులసీ సీడ్స్ అధినేత రామచంద్ర ప్రభు- రూ.1 కోటి
మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు- రూ.50 లక్షలు
డెక్కన్ ఫైన్ కెమికల్స్ డైరెక్టర్ కేవీఎల్వీ రాజు- రూ.50 లక్షలు
సప్తగిరి గ్రామీణ బ్యాంకు- రూ.32 లక్షలు
ఆర్ఎస్ కేఆర్ ఇంజినీరింగ్ కంపెనీ- రూ.25 లక్షలు
జయలక్ష్మి ఫెర్టిలైజర్స్- రూ.20 లక్షలు
యలమర్తి అవినాశ్- రూ.20 లక్షలు
సిరి సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆరుమిల్లి వివేక్- రూ.10 లక్షలు

## ఎస్టీ కమీషనర్‌కి మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం ఇచ్చిన ఆంద్రా లోతు గడ్డ గ్రామాల గిరిజనులు



భూ సమస్య , గ్రామాలలో నేటికీ 25 సంవత్సరాలు గడిచినా మౌలిక సదుపాయాలు కల్పించాలని. అలానే గిరిజనులు చేపలు పట్టుకోవడానికి (ఆంధ్ర డ్యాం) చేపల సొసైటీ ఏర్పాటు చేసి చేపలు పెంచి పట్టుకుని ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టి ఆదుకోవాలని పలువురు గిరిజన సంఘ నాయకులు,గ్రామస్తులు. వంతు రాంబాబు, ప్రకాష్ ,నరవ అప్పన్న దొర పలువురు గిరిజనులు ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి వి జి శంకరరావు గారికి వినతిపత్రం ఇచ్చి వాళ్ళ సమస్యలను చెప్పుకోవడం జరిగింది.

దీనిపై ఎస్టీ కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

## త్వరలో దుబాయ్, సింగపూర్లకు విమానాలు: రామ్మోహన్



ఏపీలో విమాన ప్రయాణికుల సంఖ్య మరింత పెంచుతామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గన్నవరం ఎయిరోపోర్టులో విజయవాడ-ఢిల్లీ ఇండిగో సర్వీసును ఆయన ప్రారంభించారు. 13 నెలల్లో 4 కొత్త సర్వీసులు ప్రారంభించాం. అక్టోబరు 26న విజయవాడ-పూణె, అక్టోబర్ 27న విశాఖ-ఢిల్లీ సర్వీసులు ప్రారంభిస్తాం. త్వరలోనే దుబాయ్, సింగపూర్కు సర్వీసులు ప్రారంభిస్తాం. దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా కనెక్టివిటీ పెంచుతాం' అని ప్రకటించారు.

## కాపులు అన్ని రంగాల్లో రాణించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాపు కుల ఐక్యత కోసం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. బీచ్ రోడ్డు నొవాటల్ హెూటల్ సమీపంలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 వ తరగతి, ఇంటర్, ఐ.ఐ.టి, నీట్ తదితర పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇచ్చి ప్రోత్సహించడాన్ని అభినందించారు. కాపు యువతకు 5 శాతం రిజర్వేషన్, కాపు కార్పొరేషన్ లో టీచర్లకు డైరెక్టర్ పదవులు వంటి కోర్కెల పట్ల సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని రంగాల్లో కాపులు ఐక్యతతో అభ్యున్నతి సాధించాలని పిలుపునిచ్చారు. 20 వేల మంది కాపులున్న టీచర్స్ రాజకీయంగా కూడా ప్రభావం చూపించగలరని పేర్కొన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు బలోపేతం కావాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జీ పంచకర్ల సందీప్, 98 వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, కాపు సామాజిక వర్గం రాష్ట్ర నాయకులు దాసరి రాము, దొరరాజు, కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

## "నేరం - ఘోరం"

నేర రహిత సమాజాన్ని నిర్మించలేమా! అంటే అది ఎవరి తరంగా కాదు అన్నది విదితం.

నేటి సమాజ మంతా నేర మయం. నేరం మనిషి మస్తిష్కమ్ నుంచి ఉద్భవించింది.

నేర స్వభావం నేరం - కరం. నేడు రాజకీయ నేరస్థులకు కొదువ లేదు.

ఎప్పుడు తెల్లవారు తుందా అని వేచి చూస్తూ ఉంటారు కొందరు నేరస్థులు. ఆఫీసుల్లో అవకాశం కోసం అర్రులు చాస్తారు.

నేరం ఒక విద్య, అది ఒక కళ. రాజకీయ పార్టీలు కొన్ని నేర కర్మాగారాలుగ మారాయి.

కొందరికి నేరం ఒక నిత్య కృత్యం, జీవన విధానం. నేర చరిత్రులు,నేర చతురత. ప్రజాస్వామ్యం లో నేరం ఒక విభాగం.

నేరం అవినీతికి ఆద్యం పలుతుంది. రాజకీయాలు నేరస్థులకు సాదర స్వాగతం పలుకుతాయి.

రాజకీయాలకు కావలసిన ప్రథమ అర్హత నేర స్వభావం. నేరస్థులందు ఆర్థిక నేరస్థులు వేరయా!

రాజ్య సభ సభ్యత్వం వారినే వరిస్తుంది. బ్యాంకులను కొట్టి, రాజకీయ పార్టీకి పెట్టుబడి పెడితే వారికే పెద్ద పీట.



ఇది జగమెరిగిన సత్యం. అలాంటి వారిపై తదుపరి కేసులు కూడా మాయం. ఇదే ప్రజాస్వామ్యం లో నేరస్థులకు చట్టం తో పనిలేని వెసులు బాటు సుమా!

**డా. నండూరి రామకృష్ణ.**

# సెయింట్ జోసెఫ్ కళాశాల

## 67 వ స్టూడెంట్ కౌన్సిల్ ప్రారంభోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉల్లాసంగా ఉత్సాహంగా 'ఫ్రెషర్స్' వేడుకలు కొత్త విద్యా సంవత్సరం ఫస్టియర్ విద్యార్థినుల్ని స్వాగ తిస్తూ సెయింట్ జోసఫ్ కళాశాలలో అత్యంత ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే నిర్వహించామని ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ తెలిపారు. కళాశాల ప్రాం గణంలో ఏర్పాటైన స్టూడెంట్ కౌన్సిల్ ప్రారంభోత్సవ వేడుకకి ముఖ్య అతిథి ప్రొఫెసర్ సుమిత్రాశ్రీపాద, పూర్వప్రిన్సిపాల్ డా. బి.ఆర్.అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ,ఆంధ్రా యూనివర్సిటీ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినుల కి సైబర్ క్రైమ్, గృహహింస చట్టం గురించి అవగాహన కలిగిస్తూ మహిళల్లో స్వయం నిర్ణయా త్మక శక్తి పెరిగినప్పుడే సాధికారిత పొందినట్లని పేర్కొన్నారు. సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ గణిత, రసాయన ఆచార్యులు రచించిన "పాఠ్యగ్రంధాలని"ముఖ్య అతిథి ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ఇన్ స్టా గ్రాం పేజీని ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమంలో చక్కని శాస్త్రీయ, పాశ్చాత్యజానపద నృత్యాలతో, పాటలతో, మూకాభినయంతో ఆహూతులను అలరించారు. మిస్ ఫ్రెషర్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. డిగ్రీ విభాగంలో సాయి ప్రణతి, వైష్ణవి, ఇంటర్ విభా గంలో పల్లవి, కీర్తన విజేతలుగా నిలిచారు. వీరిని ప్రిన్సిపాల్ కిరీటాలతోసత్కరిం చారు. కౌన్సిల్ సలహాదారులు డాక్టర్ హరిణి, పావని, ప్రమీల, సిస్టర్ దిపాలి, డాక్టర్ రమణీలత,డాక్టర్ పవన్, డా పి.కె. జయలక్ష్మి,ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రెండు వేల పైగా విద్యార్థినులు పాల్గొన్నారు.

# జగన్ అబద్ధాలు మానుకోవాలి.... కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తుఫాన్ హెచ్చరికలు ప్రభుత్వానికి ఒక రోజు ముందు తెలిసి ప్రజలకు ఆ విషయాన్ని దాచివేసి 60 మంది చనిపోవడానికి కారణమయ్యారని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి విమర్శలను తిప్పుకొట్టారు. వాతావరణ శాఖ ఐ ఎం డి హెచ్చరికలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడం వల్లే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి మరణాలు జరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార యంత్రంగాన్ని పరుగులు పట్టించి ప్రజలను కాపాడారని వెంకటరావు అన్నారు. నిన్న పిఠాపురం సమావేశంలో జగన్ ఏలేరు వరదలు చంద్రబాబు కారణమని, బుడమేరు వరదకి కూడా ప్రభుత్వమే కారణమని జగన్ రెడ్డి చెప్పడం వాస్తవాలు మరుగునపరిచి ప్రజల నుండి మద్దతు పొందడానికి కుయుక్తులు పొందుతున్నారని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బుడమేరు వాగు ఆధునీకరణ చేయడానికి 500 కోట్లతో డిపిఆర్ మంజూరు చేశారని, దాన్ని జగన్ ప్రభుత్వం రద్దుచేసి, బుడమేరు గట్లపై మట్టిని అమ్ముకొని డబ్బులు సంపాదిం చారని, ఏలేరు వద్ద ఎత్తిపోతల పథకం పురుషోత్తంపట్నం వద్ద నిర్మించడానికి పేజ్ వన్ కి 141 కోట్లు, పేజ్ టు కి 150 కోట్లు మంజూరు చేసామని బహిరంగ సభలో మాట్లాడి తరువాత దాని ఊసే లేదని బాధితులను పరామర్శిం చకుండా రోడ్ షోలో చేతులు ఊపడం, వెకిలి నవ్వులు నవ్వడం తప్ప ప్రజలకు నీ వల్ల ఉపయోగం లేదని జగన్ ని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. నిన్ను ప్రజలు విలన్ గా భావించడం వల్ల11 సీట్లు ఇచ్చారని, పవన్ కళ్యాణ్ హీరో అని, చంద్రబాబు సమర్థుడని కాబట్టే ప్రజలు ఈ రాష్ట్రానికి సరియైన నాయకుడు గా నిర్ణయించి 164 సీట్లు ఇచ్చి ముఖ్య మంత్రిగా ప్రజల చేత కీర్తించబడ్డారని, వరదలు వల్ల ప్రకృతి విపత్తు వల్ల ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలి, జరిగిన నష్టాన్ని వారికి ప్రభుత్వం ద్వారా ఎంత ఇవ్వాలని నిరంతరం అధికారి యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి నష్టాన్ని అంచనాలు వేస్తున్నారని, అలాగే పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి చర్యలు తీసుకున్నారని, ఇవి జగన్ రెడ్డికి కళ్ళకు గంతలు కట్టుకోవడం వల్ల కనపడటం లేదని, గతంలో చంద్రబాబునాయుణ్ణి శనివారం ఆదివారం హైదరాబాద్ వెళ్ళిపోతారని విమర్శించిన జగన్ రెడ్డి నేడు తాడేపల్లి నుండి బయలుదేరి బెంగళూరు యలహంక ప్యాలెస్ కి చేరుకుంటున్నారని, ఆంధ్రప్రదేశ్లో అరకొర రాజకీయం చేయడం, బెంగళూరు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు పన్నడం, వ్యాపార లావా దేవీలు చూసుకోవడం, ఆంధ్రప్రదేశ్లో శవ రాజకీయాలు చేయడం తప్ప జగన్ వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని వెంకటరావు మండిపడ్డారు. ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో అధికారులను అడ్డం పెట్టుకొని, ఇసుక మద్యం గనులు, దోచుకున్న అవినీతిపై ప్రభుత్వం విచారణలో అనేక కుంభకో ణాలు బయటికి వస్తున్నాయని, నేరం చేసిన ప్రతి ఒక్కరికి జైలుకు వెళ్లడం ఖాయమని, సహకరించిన అధికారులు, పోలీసులకు శిక్షలు తప్పవని వెంకటరావు అన్నారు.

## విశాఖలో రజనీకాంత్ సినిమా షూటింగ్... స్పాట్ కు సమీపంలో అగ్ని ప్రమాదం



దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' ప్రస్తుతం విశాఖపట్నంలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అయితే, ఈ సినిమా షూటింగ్ స్పాట్ కు సమీపంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

ఇవాళ విశాఖ బీచ్ రోడ్డులోని కంటైనర్ టెర్మినల్ వద్ద చిత్రీకరణ జరుగుతుండగా... ఓ కార్గో షిప్ లిథియం అయాన్ బ్యాటరీల లోడుతో పోర్టు వద్దకు వచ్చింది. ఆ నౌక వద్ద మంటలు చెలరేగడంతో 'కూలీ' సెట్స్ పై ఆందోళన నెలకొంది. కంటైనర్ టెర్మినల్ కు చాలా దగ్గరగా షూటింగ్ జరుపుతుండడమే అందుకు కారణం.

అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీస్తున్నారు.

రజనీకాంత్ ప్రధాన పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కూలీ' చిత్రంలో... టాలీవుడ్ కింగ్ నాగార్జున 'సైమన్' అనే పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే 'కూలీ' చిత్రం నుంచి నాగార్జున లుక్ విడుదల కాగా, రెస్పాన్స్ అదిరిపోయింది. 'కూలీ' చిత్రంలో శ్రుతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్ తదితరులు నటిస్తున్నారు.

## సీతమ్మదార బాయ్స్ హాస్టల్-2లో ఇద్దరు ఉద్యోగుల సస్పెన్సన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సీతమ్మదారలోని సాంఘిక సంక్షేమ శాఖ బాయ్స్ హాస్టల్ - 2లో ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. హాస్టల్ సంక్షేమ అధికారి ఆర్.ప్రసాదరావును సస్పెండ్ చేస్తూ, కాంట్రాక్ట్ ఉద్యోగి ఎం.అప్పారావును విధుల నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సీతమ్మ దార సాంఘిక సంక్షేమ శాఖ బాయ్స్ హాస్టల్ - 2 లోని మరుగుదొడ్ల ను శుభ్రపరిచేందుకు అక్కడ విద్యార్థులను వినియోగించి నట్లు ఈ నెల 9వ తేదీన ఫిర్యాదు అందిందని అన్నారు. విచారణలో నిజ నిరూపణ అయినందున, దీనికి కారణమైన ఆ ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ వివరించారు.

## నటి కాదంబరి జెత్వానీ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఏపీ పోలీసులు

ముంబయి నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. జెత్వానీ కేసులో ఇబ్రహీంపట్నం పోలీసులు నేడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనను అక్రమంగా నిర్బంధించి, తీవ్ర వేధింపులకు గురిచేశారని నటి కాదంబరి జెత్వానీ ఏపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.




జెత్వానీ ఫిర్యాదు నేపథ్యంలో... కుక్కల విద్యాసాగర్, మరికొందరు వ్యక్తులపై ఇబ్రహీపట్నం పీఎస్ లో కేసు నమోదైంది. 192, 211, 218, 220, 354, 420, 467, 469, 471, రెడ్ విత్ 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నటి కాదంబరి జెత్వానీ ఇవాళ కూడా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు వెళ్లి వివరాలు అందించారు.

జెత్వానీ వ్యవహారంలో పలువురు వైసీపీ అగ్రనేతలు, ఐపీఎస్ అధికారులు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.

# స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ 2024

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛ భారత్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ 2024 నిర్వహిస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమష్టిగా ముందడుగు వేయవలసిన అవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో భాగస్వామ్య సంస్థలతో శనివారం హైబ్రీడ్ విధానంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంధం చంద్రుడు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ పదో వార్షికోత్సవం, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచి పోతుందన్నారు. మహాత్ముడి జయంతి వేళ ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదీని స్వచ్ఛ భారత్ దివస్‌గా పాటిస్తున్నామన్నారు. "స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" ఇతివృత్తంగా స్వచ్ఛతా హి సేవ 2024ను నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర మంతటా పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరులలో భాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించటమే ధ్యేయంగా ముందడుగు వేస్తున్నామన్నారు. సమాజం మొత్తాన్ని భాగస్వాములను చేసేలా పక్షం రోజుల పాటు మూడు ప్రధాన అంశాలపై ఆధారపడి ఈ కార్యక్రమం కొనసాగుతుందని గంధం చంద్రుడు పేర్కొన్నారు.

స్వచ్ఛతా కీ భాగీదారి విభాగంలో తగిన ప్రచారంతో ప్రజల భాగస్వామ్యాన్ని, అవగా హనను ప్రోత్సహించడానికి మారథాన్‌లు, సైక్లోథాన్‌లు, మానవ గొలుసులు నిర్వ హిస్తామన్నారు. మొక్కల పెంపకంతో పాటు ఇతర సుందరీకరణ పనులు చేపట్టవలసి ఉందన్నారు. స్వచ్ఛత లక్షిత్ ఏకాయి - సంపూర్ణ స్వచ్ఛత విభాగంలో అధిక జనసాంద్రత కలిగిన ప్రదేశాలలో సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూ, పరిశు భ్రత లక్ష్య సాధన కోసం ప్రత్యేకించి ఒక ప్రాంతాన్ని లేదా పారిశుధ్య సమస్యను ఎంపిక చేసుకుని దానికి పరిష్కారాన్ని చూపుతామన్నారు. సఫాయిమిత్ర సురక్ష విభాగంలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం, గౌరవాన్ని కాపాడేలా విభిన్న కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆరోగ్యశిబిరాల నిర్వహణ, సంక్షేమ పథకాల లబ్ధికి ఏకగవాక్ష విధానాన్ని అమలు చేయటం వంటివి ఉంటాయన్నారు. వారికి ప్రత్యేకంగా భద్రతా శిక్షణలు పిపిఇ కిట్లు అందిస్తామన్నారు. పరిశుభ్రతను కాపాడే క్రమంలో పౌర భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని గంధం చంద్రుడు వివరించారు.

**పక్షం పాటు ప్రతి రోజు ఇలా :**

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఈనెల 17న మానవహారం, పరిశుభ్రతపై మెగా డ్రైవ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలు, 18న స్వచ్ఛత పరుగులు, బ్లీచింగ్, దోమల నివారణ మందులు పిచికారీ, నీరు నిలిచిపోయే ప్రదేశాలను శుభ్ర పరచడం, పారిశుధ్య కార్మికులకు ప్రథమచికిత్స శిక్షణ, 19న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞలు, డంప్‌ల గుర్తింపు తొలగింపు, పారిశుధ్య కార్మికుల గుర్తించి వారిని మంజూరైన పథకాలతో అనుసంధానం ఉంటుంది. 20న మొక్కల పెంపకం, 21న అవగాహన ప్రచారాలు, ర్యాలీ లు, పరిశుభ్రత డ్రైవ్, పార్కుల శు భ్రపరచడం, నిర్వహణ, అభివృద్ధి, పీపీఈ కిట్‌లు, సేఫ్టీ గేర్లు పంపిణీ నిర్వహిస్తారు. 22న మిషన్ లైఫ్ ప్రచారాలు, కాలువలు, డ్రైన్లను శుభ్రపరచడం, పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తారు. 23న వర్షపు నీటి నిల్వ, నిర్మాణాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు, రహదారుల శుభ్రత, 24న తాగునీటి నిర్మాణాల శుభ్రత, నిర్వహణపై అవగాహన ప్రచారాలు, నీటి నమూనాలను పరీక్షించడం, భద్రత, వ్యక్తిగతరక్షణపై సఫాయి మిత్ర లు వారి కుటుంబాలకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. 25న వీధినాటకాలు, మార్కెట్ ప్రాంతాలను శు భ్రపరచడం, 26న అవాంఛిత యాప్‌లను క్లియర్ చేయడం, సైబర్, డిజిటల్ స్వచ్ఛత, సంస్థాగత భవనాలు శుభ్రపరచడం, పిల్లల సంరక్షణ కార్యక్రమాలు, చేపడతారు. 27న గ్రామ, వార్డుసభల నిర్వహణ, ప్రభుత్వ ఖాళీస్థలాల సుందరీకరణ, టూరిస్ట్ పాయింట్లు, వీధుల పరిశుభ్రత డ్రైవ్‌లు, 28న సాలిడ్ వేస్ట్ మెనేజ్మెంట్ ఆస్తుల సుందరీకరణ, పునర్వినియోగానికి పనికొచ్చే ఇ-వ్యర్థాలసేకరణ, 29న చెత్తను సృష్టించే ఆర్ట్ శానిటేషన్ పార్కులపై అవగాహన, అభయారణ్యాలు, జూ ప్రాంతాలు, బీచ్‌లు శుభ్రపరచడం, 30న మూలాల విభజన, రీసైక్లింగ్ పద్ధతులు, కంపోస్టింగ్‌పై ప్రదర్శనలు, కమ్యూనిటీ బేస్డ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన డ్రైవ్‌లు, ఆరోగ్యబీమా నమోదులో సహకారం వంటి కార్యకలాపాలు ఉంటాయి. అక్టోబరు 1న విద్యాసంస్థల్లో స్వచ్ఛ హ్యాకథాన్ల నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరచడం, శానిటేషన్ కార్మికులు, ఇతరుల గుర్తింపు, సన్మాన కార్యక్రమాలు చేపడతారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పెర్మిలిన్ ప్లస్ సబ్బులు పంపిణీ



**పాడేరు:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల చర్మవ్యాధుల నివారణకు పెర్మిలిన్ ప్లస్ సబ్బులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని 117 ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 3500 మంది విద్యార్థులు చర్మవ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి ముందుగా సబ్బులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశాల మేరకు అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలో స్కాబీస్ తో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించారు. రూ 5 లక్షల విలువైన సబ్బు లను ఐ టి డి ఏ కొనుగోలు చేసింది. చర్మవ్యాధులు విస్తరించకుండా నివారణ చర్యలు చేపట్టారు. స్థానిక ఆంగ్ల పాఠశాల విద్యార్థులకు సబ్బులు పంపిణీ చేశారు. సబ్బులు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎ టి డబ్ల్యూ ఎల్. రజిని పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 17న విశాఖలో తెలుగు శక్తి ఆధ్వర్యంలో టిఎస్ఆర్ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి మాజీ రాజ్యసభ సభ్యుడు జన్మదిన వేడుకలు తెలుగు శక్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. 17న (మంగళవారం) జన్మదిన వేడుకలు టి ఎస్ ఆర్ నివాసంలో వాల్తేర్ అప్ లాండ్స్ ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు మిత్రులు అందరూ రావలసిందిగా బి.వి.రామ్ పిలుపునిచ్చారు.

## యువత ఉత్సాహంతో ఉత్సవాలు జరపడం ఆనందకరం!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల్లోని యువత తర తమ భేదాలు లేకుండా శ్రీ వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి విరివిగా భారీ అన్న సమారాధనలు జరపడం ఆనంద దాయకమని విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గం పెదవాల్తేరు చిన్నపిల్లి వారి వీధి గణేశ ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అన్న ప్రసాదం పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశాఖ తూర్పు నియోజక వర్గంలోని దాదాపు ప్రతి వీధిలో యువత తర తమ బేధాలు లేకుండా భక్తి శ్రద్ధలతో శ్రీ వినాయక ఉత్సవాలు నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం ఆనంద దాయక మన్నారు. వీటిలో తాను చాలా కార్యక్రమాలకు హాజరయ్యు నన్నారు. చిన్నపిల్లి వారి వీధిలో నిర్వహించిన ఉత్సవాల్లో చురుకుగా పాల్గొన్న 17వ వార్డు టీడీపి యువ నాయకుడు చిన్నపిల్లి నరేంద్ర, స్థానిక టీడీపి కార్యకర్తలను ఆయన అభినందించారు.

## యువతరాన్ని అలరించే చిత్రం""తల్లి మనసు""

### సీనియర్ సినీ దర్శకులు ముత్యాల సుబ్బయ్య



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రచితా మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, రఘు బాబు, శుభలేఖ సుధాకర్, శాంతి, ప్రధాన పాత్రధారులుగా, ముత్యాల సుబ్బయ్య సమర్పణ, దర్శకత్వ పర్యవేక్షణ, లో వి శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న చిత్రం తల్లి మనసు. ఈ చిత్రాన్ని ముత్యాల సుబ్బయ్య తనయుడు, అనంత కిషోర్ నిర్మిస్తున్నారు. ఓ మధ్యతరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథతో రూపొందిస్తున్న చిత్రం ఇది ఓ పాటతో పాటు మిగతా టాకీ పార్టు ఈ నెల ఆఖరికి పూర్తి చేస్తామని తెలియజేశారు సినిమా పూర్తి చేస్తామని అన్నారు. ముత్యాల సుబ్బయ్య గారు మాట్లాడుతూ , నా గత చిత్రాల వలె ఈ సినిమా కూడా ఉంటుందని, కుటుంబ ప్రేక్షకులతో పాటు, యువతరాన్ని అమితంగా ఆకర్షిస్తుందని తెలియజేశారు.



# ఘనంగా 49వ రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి యోగాసనా చాపియన్ షిప్ ప్రారంభం




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలిపట్నంలో 49వ రాష్ట్ర స్థాయి యోగాసనా చాపియన్ షిప్ పోటీలు ప్రారంభించిడ మైనది.

ఈ పోటీలకు గాను సన్ స్కూల్ డైరక్టరు వాసు యోగా పోటీలు నిర్వాహణకు వేదికగా జరుపుకోనుటకు అవకాశం ఇచ్చినారు. ఈ పోటీలు విశాఖ మోగా, స్పోర్ట్సు అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు చున్నారు. ఈ పోటీలు భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు గారి ఆశీస్సుల తో నిర్వహించు చున్నాము. ఈ పోటీలు నిర్వహణకు అయ్యే ఖర్చులు మొత్తం శతశాతం దివిస్ లేబరేటరీ వారు స్పాన్సర్ షిప్ గా ఆర్థిక సాయాన్ని అందజేయుచున్నారు.

ఈ పోటీల్లో రాష్ట్రం లోని అన్ని జిల్లాలు నుండి సుమారుగా 600 వందల మంది పాల్గొను చున్నారు. ఈ పోటీలు తేది 14-09-2024 మరియు 15-09-2024 రెండు రోజులు నిర్వహించబడును.

8సం. నుండి 60 సం, పైపడినవారు అందరూ ఈ పోటీల్లో పాల్గొను చున్నారు. ఒక్కొక్క గ్రూపు నుండి, ఒక్కొక్క జిల్లా నుండి 11 బాలుర గ్రూపులు , 11 బాలికల గ్రూపులు ఈ పోటీల్లో పాల్గొందురు. ఒక్కొక్క గ్రూపు నుండి ముగ్గురు చొప్పున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గోనేందుకు ఎంపిక చేయబడును.

ఈ యోగా పోటీలను. స్థానిక కార్పొరేటర్ గంటా ముకరాజు, దివీస్ సి ఎస్ ఆర్ మేనేజర్, . వి.సురేష్ గారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యోగా స్పోర్ట్సు అసోషియేషన్ అద్యక్షులు వర్మ, కార్యదర్శి ఎమ్. అవినాష్ గారు, విశాఖ జిల్లాయోగా స్పోర్ట్సు అపోషయేషన్ అధ్యక్షులు రవి శ్రీనివాస్, కార్యదర్శి యు.రామారావు, ఉపాధ్యాయక్షులు ఎన్. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి జె డి చక్రవర్తి, కోశాధికారి రాపర్తి శ్రీను, స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు గాడు అప్పల నాయుడు, అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొని పోటీలను ప్రారంభించారు, సన్ స్కూల్ విద్యార్థుల మార్చి ఫాస్టు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మొదట జాతీయ పతాకాన్ని, క్రీడల పతాకాన్ని, స్కూలు పతాక ఆవిష్కరణ తో పోటీలు ప్రారంభించిడం జరిగింది.

# సిద్ధి వినాయక సేవా సంఘం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ చినరామ సిద్ధి వినాయక సేవా సంఘం గణపతి నవరాత్రుల మహోత్స వములు, 30వ వార్షికోత్సవ వేడుకలలో స్థానిక శాసనసభ్యుడు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా చినరామ స్వామి కోవెల సెంటర్లో ఏర్పాటుచేసిన అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని వారిచే తిమ్మాపాత్రుని చక్రవర్తి పర్యవేక్షణలో భక్తిగీతాలు , కోలాటకాలు కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి . తెలుగుదేశం పార్టీ విశాఖజిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు 80వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు పాల్గొని కమిటీ వారిని అభినందించారు. అనంతరం కమిటీ వారు కొణతాల రామకృష్ణ కి బొడ్డేడ జోగినాయుడు గకి సాలువా వేసి సత్కరించారు.ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఈరోజు పిల్లలు పూర్తిగా వెస్ట్రన్ మ్యూజిక్ తోనే గడుపుతున్న రోజుల్లో తిమ్మా పాత్రుని చక్రవర్తి అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని బృందాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది మహిళలతో మన సంస్కృతి సాంప్రదాయాలతో కోలాటం నృత్య ప్రదర్శన నేర్పడం అభినందనీయమని అన్నారు. అనంతం చక్రవర్తి వారి బృందానికి శ్రీ చినరామ సిద్ధి వినాయక ముఖ్య ప్రోత్సాహకుడు రాంబాబుకు చిరు సత్కారం రామకృష్ణ చే కమిటీ వారు చేయించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి జనసేన పార్టీ 80వ వార్డు అధ్యక్షులు మళ్ళ శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు దూలం గోపి చినరామ స్వామి ఆలయ ధర్మకర్త విల్లూరి మహాలక్ష్మి నాయుడు సాలువ వేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంట్రేగుల బుజ్జి పీలా కాశి భీమరశెట్టి రాముడు శ్రీ చినరామ సిద్ధి నూకాంబిక సిండికేట్ , కమిటీ వారు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ భూములతో శాశ్వత పరిష్కారం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** పంచ గ్రామాల సమస్యకు తొందర లోనే పరిష్కారం లభించనుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. కర్ణాటక మాజీ డిప్యూటి సిఎం ఆర్. అశోక, ఎంపీ మునిస్వామిలతో కలిసి శనివారం ఆయన సింహాచలం నృసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ 2014-19లో దేవస్థానానికి ప్రభుత్వం చూపించిన ప్రత్యామ్నాయ భూములు వేరే వాటి కోసం కేటాయించారని, ప్రస్తుతం కొత్త భూములను గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతుందని తెలిపారు. సమాన విలువ గల ప్రత్యామ్నాయ భూములను ఇచ్చి పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని వెల్లడించారు.

**ప్రసాద్ పనులు వేగవంతం**

రూ.54 కోట్లతో ప్రసాద్ స్కీం కింద సింహాచలం దేవస్థానంలో చేపట్టిన నిర్మాణాలకు గడువు దగ్గరకు వచ్చేసిందని, వాటిపై సమీక్షించి పనులను వేగవంతం చేస్తామని గంటా తెలిపారు. దివ్యక్షేత్రం మాస్టర్ ప్లాన్, ప్రసాద్ స్కీం పనులను సమన్వయం చేసుకుంటూ భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆయన వివరించారు. వరద సహాయ కార్యక్రమాలను సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షించడం వల్ల విజయవాడ త్వరితగతిన కోలు కుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రకు కూడా వరద హెచ్చరికలు ఉన్నా సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో ముప్పు తప్పిందన్నారు. స్థానిక కార్పొరేటర్ పి.వి.నరసింహం, టిడిపి వార్డు అధ్యక్షుడు పి.శ్రీనివాస్, సీనియర్ బీజేపీ నాయకుడు జె.పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో నక్కపల్లి మండలం లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వ హించనున్నట్లు ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 17-9-24 (మంగళవారం) ఉదయం 10-00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని, భూమిసేకరణలో నేటి వరకు నష్టపరిహారం అందని రైతులు వారి వద్ద ఉన్న పూర్తి డాక్యుమెంట్ ఆధారాలతో హాజరు కావాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోరారు. మంగళవారం ఉదయం 10-00 గంటల నుండి నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి, జెడ్.ఎమ్.,ఏపీఐఐసీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు వారి సిబ్బంది, నక్కపల్లి తాసిల్దార్ మరియు వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# మధుర స్మృతులను మిగిల్చేలా విజయనగర ఉత్సవాలు



**విజయనగరం:** హాజరైన ప్రతీఒక్కరికీ మధుర స్మృతులను మిగిల్చేవిధంగా విజయనగరం ఉత్సవాలను, శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాన్ని నిర్వహించాలని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికార యంత్రాంగాన్ని కోరారు. ఈ ఉత్సవాలకు సుమారు ఐదారు లక్షల మందికి పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, వారికి ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అక్టోబరు 13, 14 తేదీల్లో విజయనగరం ఉత్సవాలు, 14,15 తేదీల్లో శ్రీపైడితల్లి అమ్మవారి పండుగ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం మొట్టమొదటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పలువురి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ, విజయనగర ఉత్సవాలు, అమ్మవారి పండుగ నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా సంబంధం ఉన్న ప్రతీఒక్కరూ అమ్మవారి పండుగకు హాజరవుతారని, వారికి చక్కని ఆతిధ్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని సూచించారు. సుమారు ఐదారు లక్షలమంది పండుగకు, ఉత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. దీనికోసం ప్రభుత్వ శాఖలన్నీ చక్కని సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సుమారు రూ.2కోట్ల అంచనా వ్యయంతో పండుగను, ఉత్సవాన్ని నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు చెప్పారు. దేవాదాయ, పర్యాటక శాఖలతోపాటు ఈ ఏడాది సెర్ప్, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖను కూడా ఈ ఏడాది భాగస్వాములను చేయడానికి నిర్ణయించామని తెలిపారు. అన్ని రకలా సంప్రదాయాలను పాటిస్తూనే, అమ్మవారి పండుగ నిర్వహించాలని, భక్తులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి కొండపల్లి ఆదేశించారు.

ముందుగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఉత్సవాలు, పండుగ నిర్వహణకు, వివిధ శాఖల ద్వారా చేయనున్న ఏర్పాట్లను వివరించారు. శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని చెప్పారు. పండగకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆలయం వద్ద ఏర్పాట్లను పైడిమాంబ దేవస్థానం చూడాలని, త్రాగునీరు, విద్యుత్ దీపాల అలంకరణ, పారిశుధ్యం పనులను మున్సిపాల్టీ నిర్వహించాలని ఆదేశించారు. మూడ రోజులముందే పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. రహదారులను సిద్ధం చేయడం, బారికేడింగ్ బాధ్యతలను ఆర్అండ్ బికి అప్పగించారు. ఉత్సవాలకు ప్రచార బాధ్యతను సమాచార పౌర సంబంధాల శాఖకు, సిరిమాను తరలించడం, రూపొందించే బాధ్యతలను అటవీశాఖకు, రవాణా ఏర్పాట్లను ఎపిఎస్ఆర్టిసి, ప్రాంతీయ ఉప రవాణాకమిషనర్‌కు అప్పగించారు. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను పోలీసు శాఖ నిర్వహించాలన్నారు. పండుగ సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఎక్కువ సమయంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని అగ్నిమాపక శాఖను ఆదేశించారు. పట్టణంలో ఎక్కడా ఆహారం కల్తీ కాకుండా, నాణ్యమైన ఆహారాన్ని విక్రయించే విధంగా హొటళ్లను ముందుగానే తనిఖీ చేయాలని ఆహార నియంత్రణ శాఖకు సూచించారు. తెప్పోత్సవాన్ని సజావుగా నిర్వహించే బాధ్యతను మత్స్యశాఖకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఏడాది రెండు రోజులపాటు 11 వేదికల్లో విజయనగరం ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా హెలీకాప్టర్ రైడ్‌తోపాటు, మరికొన్ని ఇతర హంగులను ఏర్పాటు చేయడానికి యోచిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అమ్మవారి ఉత్సవాలకు ఉత్తరాంధ్ర నుంచే కాకుండా, ఒడిషా, ఛత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాలనుంచి కూడా లక్షలాదిమంది భక్తులు హాజరవుతారని అన్నారు. అందుకు తగ్గట్టుగా పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని కోరారు. సిరిమానోత్సవం త్వరగా ప్రారంభమయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.

ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, పైడితల్లి అమ్మవారి గొప్పదనం, విజయనగరం ప్రతిష్టను చాటిచెప్పేవిధంగా డాక్యుమెంటరీని రూపొందించనున్నట్లు ప్రకటించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన పైడితల్లి అమ్మవారి పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా ఆహ్వానించామని తెలిపారు. గతంలో ఏమైనా పొరపాట్లు జరిగిఉంటే, అవి పునరావృతం కానీయకుండా, తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. అమ్మవారి పండుగను రాష్ట్రస్థాయి ఉత్సవంగా 2019లోనే ప్రభుత్వం ప్రకటించిందని, ఆ స్థాయికి తగ్గకుండా నిర్వహించాలన్నారు. దసరాకుమైసూరులో నిర్వహించే ఉత్సవాలకు ఎంతో పేరు ఉందని, ఈ ఉత్సవాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని చెప్పారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను కూడా ఆ స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, సామన్య భక్తులు దర్శనానికి ఇబ్బంది పడకుండా అధికారులంతా సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కోరారు. అమ్మవారి పండుగ, విజయనగరం ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ వివరించారు.

సమావేశంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, పైడితల్లి అమ్మవారి ఆలయ ఈఓ డివివి ప్రసాదరావు, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.